ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 73 పేజీలు: 10+4 వెల: 6.50

**అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లే: ఖర్గే** 5లో

**నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు: హసీనా**

**వక్ఫ్ పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం: హర్యానాలో ప్రధాని మోడీ** 2లో


**గీత దాటిన మిల్లర్లపై వేటు** 2లో
పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు** 2లో

**నేడే కేబినెట్ భేటీ**
అమరావతి, ఎస్‌ఐపిబిపై కీలక నిర్ణయాలు
మంత్రుల పేషీ సిబ్బందిపై చర్చ 2లో

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

- దళిత పోరాట యోధుడు అంబేద్కర్
- మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు
- అమరావతిని పునర్నిర్మిస్తున్నాం
- దళితుల అభ్యున్నతికి కట్టుబడిన టిడిపి
- అంబేద్కర్ జయంతి సభలో సిఎం చంద్రబాబు



సోమవారం పొన్నెకల్లులో ప్రజావేదికపై అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను దళిత, బహుజన వర్గాలకు ఏపీలో అంది స్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ ఆశయమని ఉద్ఘాటించారు. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారం భిస్తామని తెలిపారు. గత వైకాంగ్రెస్ పార్టీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు. గత ఎన్నికలో >>2

చార్ ధామ్ యాత్ర శ్రీ హేమకుండ్ సాహిబ్ యాత్ర
రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది!
Uttarakhand Simply Heaven!
ఉత్తరాఖండ్ ప్రభుత్వం సుగమ, సుఖమైన మరియు సురక్షితమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.
ముఖ్యమైన సూచనలు
ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
రిజిస్ట్రేషన్ జరిగిన తేదీన మాత్రమే దర్శనం.
registrationandtouristcare.uk.gov.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంది
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మిస్ అయ్యిందా...?
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది:
రిషికేశ్ | హరిద్వార్ | వికాస్‌నగర్
(హెర్బర్ట్‌పూర్, నయాగావ్) 28 ఏప్రిల్, 2025 నుండి.
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ 48 గంటలు అందుబాటులో ఉంటుంది. ధామ్ వద్ద దర్శనానికి ముందు.
25 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం...
1364కి కాల్ చేయండి
యాత్రికుల భద్రత/భద్రతను పరిగణనలోకి తీసుకుని ధామ్ వద్ద ఉన్న యాత్రికుల సంఖ్య ఆధారంగా ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.
uttarakhandtourism.gov.in
/UttarakhandTourismOfficialPage /UTDBofficial
/uttarakhand_tourismofficial Uttarakhand Tourism
ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ బోర్డ్





సోమవారం పొన్నెకల్లులోని మెకానిక్ షాపులో వివరాలు అడుగుతున్న చంద్రబాబు


# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

>> 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజి కవర్గానికి చెందిన నవీన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. బంగారు కుటుం బంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం రాష్ట్ర వ్యా ప్తంగా రూ.102.07కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘిక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం గత టీడీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత, అనిల్ అనే ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.తాడికొండ సమీపంలోని పొన్నె కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజావేదికపై ఆయన అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.బహిరంగసభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అం దరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు.2019-24మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు.మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు.చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్రం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు.

'నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారని సీఎం పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీవీరాంజనేయులు,ఎంఎల్‌ఏ యరపతినేని తదితరులు మాట్లాడారు.

### విదేశాల్లో ఉన్న విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. కొరివి రత్నలత, నెట్‌వర్క్ ఇంజినీర్, ఆస్ట్రేలియా మాట్లాడుతూ తనకు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింని ఆమె బావోద్వేగానికి గురయింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి. అనిల్, ఇంజినీర్, కెనడా కు చెందిన యువకుడు మాట్లాడుతూ మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబే కారణమని గర్వంగా చెబుతున్నా అన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.



సోమవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యపరిరక్షణ:మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కర్త విద్యావేత్త న్యాయవేత్త భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య,ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతిపదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి దోహదపడిరదని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహేబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ పౌండేషన్ అభ్యక్షులు డా. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయకులు జి. కిశోర్ కుమార్, యం. క్రాంతి కుమార్, ఎన్. బాలజీ, బి. దేవదాస్, సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌పేరుతో కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయం

**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లిం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లిం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లింలు,పస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం వితంతు మహిళలు, ముస్లిం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్‌సీ, ఎస్‌టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్‌ధన్‌ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి న్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు అని మోదీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ దాన్ని బుజ్జగింపు రాజకీయాలకు వాడుకుందన్నారు. ఇటీవల కర్నాటకలోని కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ టెండర్ల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించిందని విమర్శించారు. రాజ్యాంగంలో అలాంటి వెసలుబాట్లు లేకున్నా అక్కడి ప్రభుత్వం అలా చేసిందని విమర్శించారు. బుజ్జగింపు విధానాల వల్ల ముస్లిం వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వక్ఫ్ చట్టాలను అమలు చేయలేదన్నారు. 2013లో, ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముస్లిం వర్గాన్ని ఆకట్టుకునేందుకు వక్ఫ్ చట్టాన్ని కాంగ్రెస్‌పార్టీ సవరణ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను పట్టించుకోలేదని, ఒకవేళ ఆ పార్టీ ఆ వర్గం గురించి ఆలోచించి ఉంటే, పార్టీ ప్రెసిడెంట్‌గా ముస్లింను నియమించేదని లేదంటే ముస్లిం అభ్యర్థులకే 50 శాతం టికెట్లు ఇచ్చేదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేయలేదన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వక్ఫ భూముల్ని కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇవ్వలేదని, కానీ ఆ భూముల్ని ల్యాండ్ మాఫియా వాడుకుంటోందన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనలు భూముల్ని మాఫియాలు ఆక్రమిస్తున్నాయని, కానీ పాశ్మాండ ముస్లిం వర్గాలను ఎటువంటి లాభం చేయకుండా వదిలేసినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా అక్రమాలకు చెక్ పెట్టనున్నట్లు చెప్పారు. గిరిజన భూముల్ని వక్ఫ్ బోర్డు తాకలేదని ప్రధాని పేర్కొన్నారు.



సోమవారం గొల్లపూడి యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# గీత దాటిన మిల్లర్లపై వేటు

## రైతుకు భరోసా కల్పించేలా చర్యలు

## పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలమంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈపంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాలవర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈనేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగాఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు. పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఐపిఎస్ అధికారులకు పోస్టింగులు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు ఐపిఎస్ అధికారులకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్ర క్యాడర్‌కు చెందిన అంజని కుమార్ ఇప్పటికి కొద్ది నెలల కితమే తాను చేస్తున్న క్యాడర్ నుంచి రాష్ట్రానికి రిపోర్టు చేసారు.ఆయనను జైలు,నేర సర్వీసుల సరిచేయడం వంటి బాధ్యతలతో కూడిన పదవిలో పోస్టు చేసారు.ఇప్పటి వరకు ఈ పోస్టును అదనపు బాధ్యతలపై నిర్వహిస్తున్న కుమార్ విశ్వజిత్ ప్రభుత్వ అంతరంగికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.ఐపిఎస్ అదికారిణి అభిలాష్ బిష్ట్ పిల్లల సంక్షేమశాఖ నుంచి రిలీవ్ అవుతారు,రహదారుల సంరక్షణ శాఖ చైర్మన్ బాధ్యతల స్వీకరిస్తారు.

## కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రూరల్ విజయవాడ ప్రాంతంలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రభుత్వ భావిస్తోంది,ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు.



సోమవారం పొన్నెకల్లులో బంగారు కుటుంబసభ్యులతో సిఎం చంద్రబాబు

# నేడే కేబినెట్ భేటీ

**విజయవాడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15న జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రుల పేషీలపై నిఘాతో పాటు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఎస్ఐపీబీ ఆమోదాలు కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజధాని అమరావతి పనులు వేగవంతం పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. అమరావతి అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది అవినీతి ఆరోపణలపై క్యాబినెట్‌లో చర్చజరగనుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ నివేదిక అందినట్లు సమాచారం. ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికి కొందరు మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో ఈ అంశంపై సీరియస్ చర్చ జరిగే అవకాశం ఉంది. సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, వివిధ శాఖల పనితీరు వంటి అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రోగ్రెస్ వాటిని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, వివిధ పథకాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయో జనాలను కాపాడేందుకు కొత్త విధానాలు లేదా చట్టాల రూపకల్పనపై కూడా చర్చ జరగవచ్చు. ఈ క్రమంలో వివిధ సంస్థలు, ప్రాజె క్టుల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఐపీబీ సమీక్షిస్తుంది.

# కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొం టున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యా లయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు,తన పరిధిలో లేని అంశాల్లో తనను నిందితుడిగా పేర్కొంటారంటూ ఆయన ఎదురు ప్రశ్నలు సంధిం చారు.అనుహ్యంగా విచారణకు హాజరకాలే మద్యం కేసులో విచా రణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారుల బృందం హైదరాబాద్‌లోని కసిరెడ్డికి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తే స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ శాఖలోని పోలీసుల ప్రమేయంపైనా సిట్ విచారిస్తోంది.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు ఖిజే బ్రాండ్ల మద్యంఖి సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పనిచేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా 60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3000 కోట్ల వరకూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు రాజ్ కసిరెడ్డి చేర్చినట్లు సిట్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నాయకుడితో కలసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత సరుకు కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కసిరెడ్డే నిర్ణయించేవారని సమాచారం.





## నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్

### మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని "ఎక్స్" వేదికగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణ తంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియా డారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసుకు న్నారు. అసమానతలులేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభు త్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద బడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యా వికాసానికి కృషి చేస్తామన్నారు.

### అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగు పడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు.. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 15-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.విదియ ఉ.10.55
విశాఖ రా.3.10
వర్జ్యం ఉ.7.37-9.13
దు.ఉ.8.22-9.12, 2) రా.11.24-12.14
శుభసమయం : ఉ.6.10-6.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అధిక శ్రమ పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. తీర్థయాత్రలు చేస్తారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలు పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతనపరిచయాలు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. అనుకోని ఖర్చులు పెరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:**మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దైవ దర్శనాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్యం కలిగిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గోవుల సహజమరణాలకు రాజకీయాలకు ఆపాదించొద్దు

-2024కి 179గోవులు మృత్యువాత - మూడునెలల్లో 43గోవులు మృతి

- ఎస్వీగోశాలలో గత ఐదేళ్లలో అంతా అవినీతే - టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన ప్రకటన



మీడియాతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేవునితో సమానంగా,గోమాతను తల్లిలా భావించి పూజించే తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో గోవుల సహజమరణాలను రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. టిటిడి గోశాలలో వంద ఆవులు అనుమానాస్పదంగా మృతి చెందాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారనమైనవన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఇఒ తోసిపుచ్చారు. గత మూడునెలల కాలంలో (జనవరి ,ఫిబ్రవరి,మార్చి)వయోభారం, వ్యాధుల కారణంగా 43 గోవులు మృతి చెందాయన్నారు. అవన్నీ సహజమరణాలేనని తెలిపారు. 2024నాటికి 179 గోవులు మరణించగా, గత టిటిడి ట్రస్ట్ బోర్డు బయటపెట్టలేదని, కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపట్టదాణా అందించారని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని తెలిపారు. గత ఐదేళ్లలో తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రంశ్రద్ధ తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోధాణా కాంట్రాక్టర్ వద్ద 78లక్షలు రూపాయలు కమీషన్ నొక్కేశారని ఇఒ శ్యామలరావు సంచలన ఆరోపణ చేశారు. గత ఐదేళ్ళలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. సోమవారం మద్యాహ్నం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇఒ శ్యామలరావు గోవుల మృతిపై మీడియాప్రతినిధుల సమావేశంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు, గోవుల మృతిపై ఫోటోలు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇఒ శ్యామలరావు అన్నారు. గత ఐదేళ్లలో గోశాలలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, కనీసం విజిలెన్స్ విచారణకు కూడా అప్పటి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌లు, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి అనుమతించలేదని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారుచేశారో లేబుల్‌లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్‌లోనూ భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను గోశాలలోనికి అనుమతించలేదని, ఇప్పుడు ఎవరైనా గోశాలకు వెళ్ళి సందర్శించవచ్చని అన్నారు. చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఇఒ తెలిపారు. గోవులు ప్రతినెలా సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 54 లేగదూడలు జన్మించాయన్నారు. అయితే మాజీ ఛైర్మన్ నిరాధారణమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.

## నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.బహుజన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ రాజ్యాంగం రాసారన్నారు.అంబేద్కర్ బాటలో సీఎం చంద్రబాబు అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు.

## అంతరిక్ష కేంద్రంలో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి




షార్ బ్రహ్మప్రకాష్ హాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త** బాబాసాహెబ్ బిఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను శ్రీహరికోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి,

డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, ముత్తుచెలియన్, శంకరన్, గోపీకృష్ణ, షార్‌లోని సీనియర్ మేనేజర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాం డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని రాజ్యాంగాల్లో అత్యుత్తమమైనది మన దేశ రాజ్యాంగం. కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్లాఘించారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో నేడు ఆయన జయంతిని పురస్కరించుకొని హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ గారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారు. వెనుకబడిన, పేద, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలలో ఆత్మన్యూనత పారదోలి విద్యతోపాటు అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాలనే అంబేద్కర్ గారి సత్సంకల్పం పాలక వర్గాలకు దిక్సూచిలా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ గారి స్ఫూర్తిని భావి తరాలకు అందించేందుకు కట్టుబడి ఉంది. ఆ మహనీయుని జీవితంతో ముడిపడిన జన్మభూమి, శిక్షా భూమి, దీక్షాభూమి, చైత్య భూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమంతోపాటు వారి రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పాలకుల హయాంలో డా.సుధాకర్ గారు అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్నీ, కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్నీ ఎవరూ మరువరు. ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమే. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామన్నారు.

## డా. బిఆర్ అంబేడ్కర్ ఆశయాల బాటలో నడుద్దాం

ఆయన స్ఫూర్తితో చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలి - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనల స్ఫూర్తితో రాష్ట్రం, దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటేందుకు గొప్ప కృషిచేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో మనం ఇంత స్వేచ్ఛగా, క్రమశిక్షణతో జీవిస్తున్నామంటే దానికి రాజ్యాంగ ఔన్నత్యమే కారణమని, అలాంటి విశిష్ట రాజ్యాంగాన్ని అందించడంలో డా. బీఆర్ అంబేద్కర్ కృషి చాలా గొప్పదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ, లెనిన్ సెంటర్, డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ టక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి డా. బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం.. ఇలా ఒకటి రెండని కాదు ఎన్నో రంగాలకు చెందిన అంశాలపై లోతైన పరిశోధన చేసి, ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యమున్న భారతదేశంలో ప్రజలందరూ మనమందరం భారతీయులం అనే ఐక్యతా భావనతో ముందుకెళ్తున్నారంటే అందుకు డా. బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఔన్నత్యం కారణమని వివరించారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు.. ఇలా ఎన్నో విశిష్టతలకు నెలవు భారత రాజ్యాంగమని పేర్కొన్నారు.సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలి:.. సామాజిక అసమానతలను విద్యతో రూపుమాపవచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్ చేసిన మంచి ఆలోచనలు, ఆశయాల బాటలో యువత నడుస్తూ రాష్ట్రం,



అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద ఆయన జయంతిని నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి.లక్ష్మీశ

దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్‌తో అనుబంధం, సంబంధమున్న ప్రాంతాలను పంచతీర్థగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి, చైత్యభూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు ఎస్సీ గురుకులాల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను, ప్రాజెక్ట్ సంకల్ప్ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు జేఈఈ, ఐఐటీ, సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో పాటు వివిధ ఆర్థిక సహాయ పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

**మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. పోనకల్లు గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మగౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడానికి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన తిరిగి ప్రవేశపెడుతున్నందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీవారి సుప్రభాతసేవలో అన్నాలెజినోవా

- వెంగమాంబ అన్నప్రసాదకేంద్రంలో రూ.17లక్షలు వితరణ
- స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా అటు హిందూ సాంప్రదాయాలను ఇటు టిటిడి ఆలయ నిబంధనలను పాటిస్తూ ,కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అచ్చతెలుగు ఆడపడచులా ఆమె చీరలో సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆద్యంతం ఆమె ఆలయంలో భక్తిభావంతో గడిపారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె కుమారుడు మార్క్‌శంకర్ పవనోవిచ్ ఇటీవల సింగపూర్‌లో అగ్నిప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడిన విషయం విదితమే. ఆరోగ్యంగా కోలుకోవడంతో కుమారుడి పేరున ముందుగా ఆమె తిరుమలకు చేరుకుని ఆదివారం రాత్రితలనీలాలు సమర్పించారు. వరాహస్వామిని దర్శించుకోవడం విశేషం. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,సతీమణి అన్నా లెజినోవా కుమారుడు మార్క్‌శంకర్ ఆరోగ్యంగా కోలుకోవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులకు అన్నదానం వితరణ చేశారు. స్వయంగా లెజినోవా 17లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి అధికారులకు అందజేశారు. మధ్యాహ్నం ఒకపూటకు అయ్యే అన్నదానం ఖర్చు 17లక్షలు రూపాయలు అందించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. తోటిభక్తులతో కలసి ఆమె అన్నప్రసాదం స్వీకరించారు. వెంగమాంబ భవనంలో ఆమెను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలసి పలకరించారు. అన్నప్రసాదాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. లెజినోవాను చూడటానికి పవన్ అభిమానులు, కూటమి నేతలతో సందడిగా మారింది. మధ్యాహ్నం ఆమె తిరుమల నుండి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళారు. కుమారుడు ఆరోగ్యంగా కోలుకోవడంతో ఆపదమొక్కుల వెంకన్నకు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన అన్నా లెజినోవా సోమవారం ఉదయం ఆలయంలో,తిరుమలలో పూర్తిగా సాంప్రదాయాలు పాటించారు. అన్నదానం భవనంలో ఆమె శ్రీవారి చిత్రపటానికి హారతి ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఆమె సాంప్రదాయ దుస్తులు ధరించి తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## మండువేసవిలో ఉరుములు, వడగళ్ల వాన

- ఘాట్‌లో ఈదురుగాలులు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వేసవిఉష్ణోగ్రతలు 41డిగ్రీలు నమోదై, సూర్యవేడికి భక్తులు విలవిలాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నల్లటిమబ్బులు కమ్ముకుని ఉరుములతో వడగళ్ళవాన కురిసింది. పది నిమిషాలుపైగా తిరుమల, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షం కురిసింది. ఈదురుగాలులు వీచాయి. దీంతో ద్విచక్రవాహనాల్లో ఘాట్‌లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేసవిలో కాస్తఉపశమనం కలిగించేలా వాన కురిసింది. మళ్ళీ ఎప్పుడు వస్తావు వానా అంటూ భక్తులు ఆలయం ముందు వేడుకున్నారు. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. బలమైన గాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డి, ఏపి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, భారత ఫీల్డింగ్ కోట్ టీం దిలీప్ శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కదంబవనంలో మంటలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి మండుతుండటంతో సోమవారం మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో తిరుమలలోని హెచ్‌విసి ప్రాంతంలో ఉన్న కదంబవనంలో అగ్నిమంటలు వ్యాపించాయి. ఈ మంటలు ఎలా వ్యాపించాయనేది తెలియకపోయినా ఆ ప్రాంతంలో భక్తులు ఎవరైనా అగ్గిపుల్లగీయడంగానీ, సిగరెట్‌ముక్క పడేయడం వల్ల జరిగి ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు పూర్తిగా అదుపులోకి తెచ్చారు.దీంతో పెద్ద నష్టం తప్పింది. ఈ ప్రాంతంలోని మార్గంలో భక్తులు కూడా సంచరిస్తుంటారు.

# అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షమొందాలి!

## కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

## దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూదాద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు.సోమవారం ఆశ్రమంలోని ప్రసంగాల వేదిక మీద ఆమె మాట్లాడుతూ గురువు అవసరాన్ని, ప్రాధాన్యతను వివరించారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వద్దున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళ కళ లాడింది.ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వారూపానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు. మట్టిణి మాణిక్యంగా అలాగే ఏమి తెలియని వ్యక్తిని మేధావిగా తీర్చి దిద్దే శక్తి ఒక్క గురువుకే ఉందని నంబూరు పీఠాధిపతి చంద్రకాళీమాతాజి అన్నారు. సోమవారం నాటి కార్యక్రమాలకు ఆమె ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె గురువు గొప్పతనం గురించి వివరిస్తూ గురుబోధనలతో అజ్ఞాని విజ్ఞాని కాగలడన్నారు. గురువు అనుగ్రహం చేత ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తున్నాడని కానీ గురుబోధనల్లోని ఆధ్యాత్మిక చింతనను విస్మరిస్తున్నారన్నారు. మనల్ని పుట్టించిన భగవంతుని ఆరాధనను విస్తరిస్తున్నారు.

## అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

**దొరవారిసత్రం ఏప్రిల్ 14 ప్రభాత వార్త.** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీదనమల్లి పంచాయితీ కె.పి.వి. కండ్రిగ గ్రామంలో వై.యస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి ఆద్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రజల అభ్యన్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహోన్నత వ్యక్తి ఆలోచనలలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని కోరారు.అయితే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల విభాగ అధ్యక్షు డు ఉన్నారు.

# భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య!

## విశాఖలో చోటుచేసుకున్న ఘటన..

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** భర్త చేతిలో నిండు గర్భిణీని దారుణ హత్య..!!!విశాఖ మరో లో దారుణ ఘట!!అనుమానపు మనస్పర్థలతో ఇద్దరి మధ్య ఘర్షణలు..!!!నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులుమానవ సంబంధాలు మంట గలిసిపోతున్నాయి.అనుమానం అనే పెను భూతంతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.నూరేళ్లు నిండకుండానే అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు.ఇందులో ఆర్థిక సంబంధాలు కారణం కాగా మరికొన్ని వివాహేతర సంబంధాల కారణంగా కనిపిస్తున్నాయి.ఈ క్రమంలోనే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్లు తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన తన భార్యను అతికిరాతంగా హత్య చేశాడు.ఈ సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. నిండు గర్భిణీ భర్త క్షణికా వేశానికి మృతి చెందడంపై స్థానికులు కంటతడి పెట్టారు.సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఇక వివరాల్లోకి వెళ్తే..అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన కీధర అనూషను, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెడ్డాడ జ్ఞానేశ్వర్2022 డిసెంబర్ 10గెడ్డాడ జ్ఞానేశ్వర్ పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరిదీ ప్రేమ వివాహం.పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీ లో వీరు నివాసం వుంటున్నారు.వాళ్ళింట్లో వీళ్ళిద్దరికి పెళ్లి అయినట్లు కానీ,ఆమె గర్భవతి అయినట్లు కానీ తెలీదు.ఇదిలావుండగాహాస్పిటల్ లో సోమవారం నాటికి డెలివరీ డేట్ కూడా ఇచ్చారు.రెయిన్ బో హాస్పిటల్ లో ఆదివారం అడ్మిట్ కావాలిసి ఉంది.ఆదివారం ఎందుకు సోమవారం వెల్దామని భర్త నచ్చ చెప్పాడు.అయితే ఈ క్రమంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.జ్ఞానేశ్వర్ కు మరొక మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న విషయంపై తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతూ ఉండేది.ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి ఆమెకు సర్ది చెప్పేవాడు. అయినప్పటికీ అతని వ్యవహార శైలిపై ఆమెకు మరింత అనుమానాలు ఎక్కువయ్యాయి.వారిద్దరి మధ్యన జరిగిన ఘర్షణ నేపథ్యంలోచున్నీతో ఆమె మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేశాడు. ఆమెను అత్యవసర నిమిత్తం కేజీహెచ్ తరలించారు.ఇప్పటికే ఆమెకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తానే చంపేసినట్లుగా భర్త అంగీకరించినట్లు సమాచారం. పోలీసులు కూడా హత్య గా కేసు నమోదు చేశారు. గెడ్డాడ జ్ఞానేశ్వర్ కుసాగర్ నగర్ వ్యూ పాయింట్ లో రెండు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు కూడా ఉన్నాయి.క్షణికావేశంలో తాను ఈ తప్పు చేశానని పోలీసుల ముందు అంగీకరించినట్లు తెలుస్తోంది.

వార్త

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్


# పబ్లిక్ సర్వెంట్లలో జవాబుదారీ అవసరం!

**ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వశాఖ అధికారి అయినా, ఏస్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏచట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలుచేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి.**



డి.వి.లక్ష్మీనారాయణ

పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం చేయకుండా నిరోధించటానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టంలోను, నేర విచారణా చట్టంలో ఇంకా ఇతర చట్టాలలో దుర్వినియోగం అవుతున్న నిబంధనలను రద్దు చేయవలసిన అవసరం ఎంతైనాఉంది.తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా గానిఇంకా పాత,కొత్త భూసమస్యలు ఇతర సమస్యల పరిష్కారంకోసం నిత్యం బాధితులు పెద్ద సంఖ్యలో గుంపులుగా తిరునాళ్ల మాదిరి ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలను, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వారు సదరు అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. వీళ్ల స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సిన అంశాలలో మాత్రమే సహజంగా బాధితులు కొద్ది సంఖ్యలో వీళ్లదగ్గరకు రావాలి.కాని తద్విరుద్ధంగా ప్రతి చిన్న సమస్య నుండి పరువు మర్యాదల అంశాలతోసహా జీవన్మరణ సమస్యలదాకా మంత్రులు,పబ్లిక్ సర్వెంట్లు, రాజకీయ ప్రముఖుల వద్ద తిరునాళ్ల మాదిరి గుంపులుగా బాధితులు గంటల తరబడి క్యూలో నిల్చుని మొరపెట్టుకుంటున్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి చిన్నపనికి సైతం తరచుగా చట్టాలు కనుమరుగై రాజకీయ జోక్యం, పనిభారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి.అన్నిప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు, ఆర్థిక వనరుల కొరత పట్టిపీడిస్తున్నాయి. అయితే సిబ్బంది అధికారుల కొరత ఉంటే అందించేసేవలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతుంది. అంతేకాని అవినీతి, అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం ఎందుకు జరుగుతుంది? ఇక గత్యంతరం లేక న్యాయభిక్ష కోసం దిగువ కోర్టు నుండి రాష్ట్ర దేశఉన్నత న్యాయస్థానాల వరకువేలు,లక్షల సంఖ్యలో నిరీక్షిస్తున్నారు. న్యాయస్థానాలపై మోయలేని భారాన్ని మోపుతున్నారు. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితోనే ప్రభుత్వ సేవకుల పరువు ప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. ఫలితంగా పలువురు పబ్లిక్ సర్వెంట్లు ప్రజాసేవకులుగా కాకుండా ప్రజా పెత్తందార్లుగా కొనసాగుతున్నారని బాధితుల ఆవేదనగా ఉంది. ఇక అసలు పబ్లిక్ సర్వెంట్ల అవినీతికి రాచమార్గాలు ఎలా ఉంటాయంటే మొదటిది ఒక వ్యక్తి తను చట్ట విరుద్ధంగా ఆర్థికపరంగా ఇతరత్రా ప్రయోజనం పొంది అందుకు సహకరించిన పబ్లిక్‌సర్వెంటుకి లభించిన ప్రయోజనంలో లంచం రూపంలో వాటా ఇవ్వటం, ఈ విషయంలో అటు లబ్ధిదారుకి ఇటు వబ్లిక్ సర్వెంట్కి ఇద్దరికి ఉభయ తారకంగా ప్రయోజనమే కాబట్టి ఎవరికీ అభ్యతరంఉండదు. ఇక రెండవది మరొక వ్యక్తి చట్టం పరిధిలో ప్రభుత్వ సేవ లభించటం లేక సమస్య/ ఫిర్యాదు పరిష్కారం కావటం కోసం పబ్లిక్ సర్వెంట్లకి ప్రతిఫలం ముట్టచెప్పటం. ఇది తప్పనిసరి తద్దినంలా తయారయింది. ప్రతిఫలం అందకపోతే సంవత్సరాలు గడిచినా అతీగతి ఉండదు. కొన్ని సందర్భాలలో అసలు పనికాదు. ఆపరిస్థితిలో మనం కోర్టు ద్వారా న్యాయం పొందాలంటే ఖర్చులు సుమారు ఒక లక్ష దాక ఖర్చుకావచ్చు. అదే పబ్లిక్ సర్వెంట్‌కి కోర్టు ఖర్చులో సగంఇస్తే పనితేలిగ్గా అయిపోతుంది. న్యాయపోరాటంతో అయ్యే ఖర్చులు లెక్కవేసుకుంటే లంచం ఇవ్వటమే తక్కువ ఖర్చు. ఇక పబ్లిక్ సర్వెంట్‌లు అధికార దుర్వినియోగానికి, చట్టాల నిర్వీర్యానికి పాల్పడుతున్నారని, ఇంకా తమ అర్జీలు లేక సమస్యలు సంవత్సరాలుగా పరిష్కారం చేయటంలేదని



వేలు, లక్షలలో బాధితులు కనిపించని దేవుళ్లందరికి కనిపించిన ప్రతి పబ్లిక్ సర్వెంట్కి మొరపెట్టుకుంటున్నారు. అందుకు కారణం పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనల కవచాలు. ఈ రక్షణ కవచాలు ధరించి ఒక శాతంగా ఉన్న పబ్లిక్ సర్వెంట్లు 99 శాతంగా ఉన్న ప్రభుత్వ సేవలు పొందే అర్జిదారులు/ తమ సమస్యల పరిష్కారం కోరేఫిర్యాదుదారులను శాసిస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేధిస్తున్నారు. చట్టాలను నిర్వీర్యం లేక దుర్వినియోగంచేసి కష్ట, నష్టాలకు గురిచేస్తున్నారు. వేధింపులకు గురవుతారనే అనుమానంతో రక్షణ పేరుతో ఒక శాతం పబ్లిక్ సర్వెంట్లకి 99శాతం ప్రజలను బలిచేయటం న్యాయం కాదు. మనలను పరిపాలించిన తెల్లదొరలు భారతీయులను అన్ని విధాల అణగదొక్కటానికి అప్పట్లో ఉన్నతాధికారులుగా ఎక్కువ తెల్లదొరలే కాబట్టి పబ్లిక్ సర్వెంట్లకి ప్రజలపై అపరిమిత అధికారాలు ఇచ్చారు. పబ్లిక్ సర్వెంట్లకి పరిమిత అధికారాలు ఉండాలి. అంతేకాని ప్రశ్నించటానికి వీలులేని అధికారాలు దేనికి? ప్రజాస్వామ్య దేశమని మనం గర్వంగా చెప్పుకుంటున్న మన దేశంలో ఇంకా పబ్లిక్ సర్వెంట్లకి నిరంకుశ అధికారాలు కొనసాగటం దురదృష్టకరం. పబ్లిక్ సర్వెంట్లకి ఆరక్షణ నిబంధనలు లేకపోతే కేసుల భయంతో పబ్లిక్ సర్వెంట్లు నిర్భయంగా విధులు నిర్వహించలేరని ఒక వాదనగా ఉంది. ఆ వాదన ఏమాత్రం సమర్థనీయం కాదు. ఎందుకంటే ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలుంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులుపెట్టే బాపతుసామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్ల అందుబాటులోఉంటాయి. కాబట్టి వెంటనే నిరూపించి బయటపడటం పెద్ద కష్టం ఏమికాదు. అదే పబ్లిక్ సర్వెంట్ చట్ట దుర్వినియోగం లేక నిర్వీర్యం నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి అసాధ్యం. సంఘటిత పబ్లిక్ సర్వెంట్స్‌ని అసంఘటిత సామాన్య బాధితులు ఎదుర్కోలేరు. ఒక సామాన్య పౌరుని విషయంలో సైతం ఏచట్టాన్ని నిర్వీర్యం చేసినా లేక దుర్వినియోగం చేసినా కేసుల్లో ఇరుక్కుని బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితివస్తే అధికారంలో ఏపార్టీ ఉన్నా గాని పబ్లిక్ సర్వెంట్లు చట్టాలకి అనుగుణంగా మాత్రమే విధులు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు కాబట్టే సామాన్య ప్రజానీకం జీవశ్చవాల మాదిరి భారంగా బ్రతుకు లీడుస్తున్నారు. ఈ దుస్థితిలో అధికారబలం, మందిబలం, ధనబలం, ఏదోకటి ఉన్నవాళ్లకి ఏదైనా సమస్యవస్తే వాళ్లకి అందుబాటులో ఉన్న అధికారంతో, మంది మార్బలంతో లేకపోతే గోతాలతో డబ్బు గుమ్మరించి ఏదోవిధంగా పరిష్కారం చేసుకుంటారు. అదే పైన తెల్పిన త్రివిధ బలాలలో ఏ ఒక్కటిలేని రెక్కాడితేకాని డొక్కాడని పేదలకి, లేక కనీస అవసరాలు మినహా పెద్ద ఖర్చులు వస్తే తట్టుకోలేని మధ్య తరగతి ప్రజానీకానికి ఏ చిన్న సమస్య ఎదురైనా పెద్ద గండంగా పరిణమిస్తుంది. అయితే అలాంటి వారికి ప్రభుత్వ కార్యాలయాలలో, న్యాయస్థానాలతో అవసరం ఎందుకు వస్తుంది అనే ప్రశ్న ఉదయించవచ్చు. బీదవారికి సమస్యలు ఏమి ఉండవు అనుకోటానికి వీలులేదు. అసలు పేదరికమే ఒక పెద్దసమస్య. దానికి అనుబంధంగా అనేక సమస్యలు కొలువుతీరి ఉంటాయి. అప్పుడు సమస్యలు భరించలేక, అన్యాయాన్ని ఎదుర్కోలేక న్యాయాన్ని కొనలేక(అంటేన్యాయ పోరాటానికి అయ్యే ఖర్చులు భరించలేక) 'ఓ కాలమా నీకిది న్యాయమా?' అని ప్రశ్నిస్తూ 'కరుణలేని కాలం కసిరి కాటు వేసే బ్రతుకే రగిలే చితి అయిపోయే' అని తీవ్ర మానసిక వేదనతో దుఖించే దీనులను ఆదుకోవటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత కాదా. అందువలన ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా అధికారులపై శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వ శాఖ అధికారి అయినా, ఏ స్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏ చట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలు చేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి. ●

# కాటేస్తున్న కల్తీ పాలు


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో కల్తీ రానురాను పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదంగా మారుతున్నా పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ కల్తీ భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. కొందరు దళారులు, వ్యాపారులు లాభాలకోసం పప్పుదినుసులు, మసాలాలు, నిత్యావసర వస్తువుల సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. గత నెలలో హైదరాబాద్‌లో ఏకంగా కుల్లిపోయిన మాంసం ఏకంగా క్వింటాళ్ల కొద్దీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డాయి. ఈ మాంసం కుళ్లిన వాసన రాకుండా వెనిగర్ లాంటివి చల్లి హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. ఇది ఏనాటి నుంచో జరుగుతున్నట్లు సమాచారం. ఇక పాలల్లో కల్తీ అదుపు లేకుండాపోతున్నది. వాస్తవంగా కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లోనే తీసుకువచ్చినా అమలు విషయం అంతగా పట్టించుకునేవారే లేకుండాపోయారు. భారత్ ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. 1947లో వంటనూనెల నియంత్రణ చట్టం 1995 లో నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం అన్నింటి కంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్నిదాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు.ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయిందనే చెప్పొచ్చు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పాలు, టీ తాగడం అలవాటు కావడంతో వినియోగం పెరుగుతున్నదనే చెప్పొచ్చు. పెరుగు, మజ్జిగా నిత్యం తీసుకోవడంతోపాటు పాలపదార్థాలతో తయారయ్యే స్వీట్ల వాడకం కూడా పెరిగిపోతున్నది. 2024లో విడుదలైన గృహవినియోగ వ్యయ సర్వే నివేదిక ప్రకారం పప్పులు, తృణధాన్యాల కంటే ఎక్కువ డబ్బును పాల కోసం ఖర్చు చేస్తున్నారు.కానీ వారు ఆశించిన మేరకు స్వచ్ఛమైనపాలు లభించడం లేదు. ముఖ్యంగా చిక్కగా ఉండే పాలంటే ఇష్టపడుతున్నారనే బలహీనతను సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు భారీఎత్తున కల్తీకి పాల్పడుతున్న విషయం తరచుగా బయట పడుతున్నది. గ్లూకోజ్ ద్రావణం, రవ్వ, ఎసిటిక్ ఆసిడ్ వంటివికలిపి నకిలీ పాలనుతయారు చేస్తున్న ముఠా ఒకటి హైదరాబాద్‌లో పట్టుబడింది. ప్రమాదకరమైన మాల్టోడెక్స్‌ట్రిన్, పామాయిల్‌ను పేస్ట్‌లా చేసి పాలల్లో కలిపి అమ్ముకుంటున్న కొందరు దళారులు రాయలసీమ ప్రాంతాల్లో పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో అమ్ముతున్న పాలల్లో కూడా కల్తీ భారీగానే జరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కల్తీ పాలతో ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన బాలబాలికలు అనేక రుగ్మతలకు గురవుతున్నారనే ఆందోళన వ్యక్తంచేసిన అత్యున్నత న్యాయస్థానం ఈ దుర్మార్గాన్ని అణచివేసింది. తగిన మార్గ దర్శకాలను దాదాపు దశాబ్ద క్రితమే జారీ చేసింది. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న కల్తీ రాయుళ్లకు జైలు శిక్షను ఆరునెలల నుంచి సంవత్సరానికి పెంచాలని సూచించింది. కల్తీపాలను సేవిస్తే అజీర్తి సమస్యలతో ప్రారంభమయ్యే కడుపు నొప్పితోపాటు మూత్ర పిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. అంతేకాదు రసాయనికాలతో కూడిన పాలను దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం ఉందని కూడా వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని, ఇటీవల కాలంలో ప్రొటెన్‌ను పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి పాలద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నా యి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. అంతేకాదు మామూళ్ల కోసమో, అలక్ష్యంతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై కూడా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యం కాదు.



బార్కర్

చదువుని మించిన ధనం అన్నది లేనే లేదు. అది మంచి రోజులలో ఆభరణంగా ఉంటూ, చెడు రోజులలో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్

# పేపర్ లీక్ బంగారు భవిష్యత్‌కు గొడ్డలిపెట్టు!

బుగ్గన మధుసూదనరెడ్డి

పేపర్ లీక్ వ్యవహారం అనేది ఈ రోజుదికాదు గతంలో సైతం పలు సందర్భాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌తో ఈ పేపర్ లీక్ వ్యవహారం ఆటలాడుకున్న విషయం మనందరికీ విధితమే. ముఖ్యంగా పేపర్ లీక్ జరిగే అవకాశం ఏ మాత్రం జరుగని రీతిలో సాంకేతికంగా మనం ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికి ఈ సమాజంలో లాలూచి పడే వ్యక్తులు ఏదో ఒక మూలాన ఉండటం వలన ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో పబ్లిక్ పరీక్షల సమయాన ఏదేని సబ్జెక్టుకు సంబంధించి ఈ పేపర్ లీక్ ఉదంతం సంభవిస్తూ బాగా కష్టపడి చదివే విద్యార్థులు నోట్లో మట్టికొట్టేలా ఈ అనారోగ్య వాతావరణం పొడచూపుతుండటం నిజంగా అత్యంత దురదృష్టకరమైన విషయం. ఇందుకు ప్రధాన కారణం ఈ సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా బాగా పలుకుబడి వున్న వ్యక్తుల అండదండలతో దానికి సంబంధించిన శాఖలో పనిచేసే వ్యక్తులు డబ్బుకు ఆశపడి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే రీతిలో వ్యవహారిస్తూ మన భారతదేశ విద్యావ్యవస్థకే,పబ్లిక్ పరీక్షలు నిర్వహించే వారి ఉనికినే భ్రష్టుపట్టించేలా వ్యవహరించే వారి తీరుతెన్నులు ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఓ సిగ్గుచేటైన,హేయమైన విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతంఈ మధ్యనే లీక్ వ్యవహారం ఒకటి బయటకు రావడం ఒక పెను సంచలనానికి కారణభూతమైంది. కనీసం తరచుగా సంభవిస్తున్న ఈ చేదు అనుభవాలను దృష్టిలోపెట్టుకొని అయిన విద్యాశాఖకు చెందిన వారుగాని పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు వారిలో ఎవరైనాగాని లేక ఆయా శాఖకుచెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఇలాంటి అనారోగ్య, అనాగరిక రీతిలో ఒకవేళ కాసులకు కక్కృతిపడి మరీ ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పాలుపంచుకుంటే మాత్రం అంతకు మించిన పాపం వారికి మరొకటి ఉండదు. ఎందుకంటే పబ్లిక్ పరీక్షల సమయాన ఈ పేపర్‌లీక్ ఉదంతాలు బయటకు పొక్కితేమాత్రం అనవసరంగా బాగా చదువుకునే విద్యార్థుల, సరస్వతిపుత్రుల ప్రిపరేషన పై అది తీవ్రప్రభావం చూపి వారి చదువు అటకెక్కే ప్రమాదం సైతం బాగాపొంచి ఉంటుంది. ఎలాగంటే బాగా డబ్బు, పలుకుబడి ఉండి విద్య సరిగా అబ్బని విద్యార్థుల కోసం ఇలాంటి చట్టవిరుద్ధమైన పేపర్ లీక్‌కు ఎవరైనా ఉపక్రమిస్తే ఎంతైనాఅది బాగా చదువులో ముందుండే వేలాది మంది విద్యార్థుల మెడకు కచ్చితంగా ఒక ఉరి కంభం,ఒక ఉరి కొయ్యను బిగించడం క్రిందకు వస్తుంది తప్ప మరొకటి కాదు. ఏదిఏమైన మన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయా విద్యాశాఖ మాత్యులు, ఆయా రంగానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు పెద్దలు ఈ పేపర్ లీక్‌వ్యవహారం విషయంలో మరోసారి ఎంతమాత్రం తప్పుదొర్లకుండాచట్టరీత్యా అత్యంత కఠి నంగా వ్యవహారించాల్సిన గురుతర బాధ్యత వారందరిపై ఎంతైనావుంది. ఏమైనా తరచుగాసంభవిస్తున్న ఈ పేపర్ లీక్ వ్యవహారం మన భారతదేశ విద్యావ్యవస్థకే ఒక మాయ ని మచ్చ వంటిది. ఒక విధంగా ఈఅనారోగ్య వాతావరణం పొడచూపడం అనేది మన విద్యావ్యవస్థ కీర్తి, ప్రతిష్టలకే కచ్చితంగా మసక బార్చే వ్యవహారం ఈ పేపర్ లీక్ ఉదం తం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. అన్నింటికి మించి ముమ్ముందు రాబోయే అకాడమిక్ సంవత్సరం లోనై నా ఈ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో విద్యావ్యవస్థకు ఇలాంటి అప్రతిష్టతెచ్చే ఈ పేపర్ లీక్ వ్యవహారం తలెత్తకుండా విద్యార్థుల భవిత అధోగతి పాలు కాకుండా చట్టరీత్యా చాలా కఠినచర్యలు తీసుకోవాల్సి న బాధ్యత ఆయా రాష్ట్ర విద్యాశాఖ వారిపై, పబ్లిక్ పరీక్షలు నిర్వహించేబోర్డు అధికారులపై ఎంతైనా వుంది. రేపటి మన భారతదేశ అభివృద్ధిలో పాలుపంచుకో బోయే సరస్వతి జ్ఞానపుత్రుల జీవితాలు ముమ్ముందు ఉజ్వలంగా మరో పది కాలాల పాటు దిగ్విజయంగా వర్థిల్లాలి. ●

## ప్రజావాక్కు



### ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ముంబైలో ఎనిమిది ముఖ్యమైన రద్దీ ప్రదేశాలలో జరిగిన మారణహోమంలో ప్రధానసూత్రధారి అయిన తహవ్వుర్ హుస్సేన్ రాణాను అమెరికా నుండి భారత్‌కు రప్పించడం మన దౌత్యవిజయమేనని చెప్పాలి. ఆనాటి మారణహోమం మరువరానిది.నూటడెబ్బైమంది పైచిలుకు అమాయక ప్రజలప్రాణాలు పోగా వందలమంది గాయపడ్డారు. అజ్మల్ కసబ్ ఒక్కడే పట్టుబడ్డాడు. వీరంతా పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థకు చెందిన వారుగా చెప్పబడ్డారు. రాణా పాకిస్థాన్‌లో మిలిటరీ డాక్టరుట. ముంబై పేలుళ్ల అనంతరం అమెరికా పారిపోయి తలదాచుకున్నాడు. ప్రత్యేక విమానంలో అత్యంత భద్రత మధ్య రాణాను భారత్‌కు తీసుకువచ్చి తీహార్‌జైలుకు తరలించారు.మరి ఆ ఉగ్రవాదిని ఎందుకుభారత్ తీసుకోచ్చినట్టు?రాణాకు ప్రణాళికను రచించిన పాకిస్థాన్‌కు చెందిన అమెరికా ఉగ్రవాది డేవిడ్ హెడ్లీని భారత్‌కు రప్పించే ప్రయత్నం చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ట్రైబల్ గురుకుల డిగ్రీ కళాశాలలో సమస్యలు

ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల సమస్యలను, వసతి సౌకర్యాలను, తెలంగాణ రాష్ట్రట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన మంత్రి చొరవతీసుకొని ఎక్కడసాంక్షన్ అయిన డిగ్రీ కళాశాలను అక్కడనే నడపాలి. సాంక్షన్ ఒకచోట క్లాసులు జరిగేది మరొకచోట ఉండకూడదు. ఈవిధానం వలన పిల్లలు సాంకేతిక ఇబ్బందులు పడుతున్నారు.వచ్చే విద్యా సంవత్సరం ఎక్కడ సాంక్షన్ అయిన కళాశాలలో అక్కడే ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

### అసమానతలకు ఆలవాలం ఉపాధి హామీ

ఉపాధి హామీపథకం పౌరుల కనీసహక్కుగా రూపొందించబడిన ఈపథకం అసమానతలకు ఆలవాలంగా ఉంటుంది. ఉపాధిహామీలో రాష్ట్రాలకు కనీసం హక్కు లేకుండాఉన్నది. రాష్ట్రఅవసరాలకు అనుగుణంగా పనుల ను ఎంపిక చేసుకునే బాధ్యత రాష్ట్రాల చేతిలో ఉండాలి. కానీ కేంద్రం కర్ర పెత్తనం చేస్తున్నది. సాగులో లేని బీడు భూములుతెలంగాణలో అయిదు శాతం వరకు ఉన్నాయి. ప్రతి రైతుకు చేపల చెరువులు అవసరం ఉంటుంది.

- భారత అవినాష్, జనగామ

### హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనం చేస్తామని విద్యాశాఖ పేర్కొన్నది. 117 రద్దు చేసి హైస్కూళ్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపంచమని విజ్ఞప్తి చేస్తుంటే 1,2తరగతులను కూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు. 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వం విలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హై స్కూళ్లలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లోకి 3,4,5 తరగతులను వెనక్కి పంపాలి. 1,2 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో ఉంచాలి. 1,2 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది. విద్యాశాఖ మంత్రి దృష్టికి చేరాలని ముఖ్యమంత్రిగారి దృష్టిని చేరాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ద్వారా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనేక ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. అన్ని డిపార్టెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండడంవలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. కొంతమంది పుట్టిన తారీఖునుండి ప్రమోషన్లు ఇచ్చేయమని అప్పీలు చేశారు. స్కూల్ అసిస్టెంట్లుగా చేసిన ఆకాలాన్ని పరిగణలో తీసుకొని స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీకి నోషనల్గా దాన్నికలిపి హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇవ్వాలి.

- వీరగంట భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

### ఇంటర్ విద్యా విధానంలో మార్పులు చేయొద్దు


ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగుభాషను మనం మరుగునపడేస్తున్నాం. ఇదంతా భాష మీదున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది. కావున భావితరాలకు తెలుగు భాషను అందించి మాతృభాషను కాపాడుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

# పాత స్నేహానికి కొత్త పొత్తు పొడుపు

అప్పన్న గొనప

తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపిరి పోస్తున్న బిజెపి - అన్నాడీఎంకే పొత్తు 2026 ఎన్నికలను కేంద్రంగా చేసుకొని భారత రాజకీయ రంగస్థలంపై తన ప్రభావాన్ని చూపించబోతుంది. గతంలో విడిపోయిన ఈ రెండుపార్టీలు మళ్లీ చేతులు కలిపిన విషయం ద్వారా, ఒక రాష్ట్ర రాజకీయ పునర్నిర్మాణానికి వేదిక సిద్ధమవుతోంది. ఈ పొత్తు వెనుక ఉన్న వ్యూహాలు, బిజెపికి దక్షి ణ భారతంలో పట్టు సాధించే ప్రణాళికలు, అన్నాడీఎంకెకు ప్రజాధారణ పునః స్థాపన లక్ష్యాలు మొదలైన అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. 2019-2021 ఎన్నికల నాటికే బిజెపి - అన్నాడీఎంకె పొత్తు తెగిపోయింది. జయలలిత మృతితో అన్నాడీఎంకేలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించింది. మోడీ షా జంట బిజెపిని జాతీయ స్థాయిలో బలంగా తీర్చిదిద్దుతున్న వేళ, తమిళనాడు మాత్రం ఎప్పటికీ ఆ పార్టీకి అజేయంగా మిగిలింది. గతంలో రాజనీతి గతంగా జరిగిన విభేదాలు, బిజెపికి వ్యతిరేకంగా ఉన్న తమిళ జాతీయతా భావాలు అన్నాడీఎంకెను తొలగించాయి. కానీ ఇప్పుడు, రాష్ట్రంలో డిఎంకెకు వ్యతిరేకంగా ఏర్పడిన అసంతృప్తిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఈ పొత్తు తిరిగి రూపొందించబడింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మరోసారి అధికారంలోకి రావడంతో పాటు, దేశంలో విపక్షాలు గందరగోళ స్థితిలో ఉన్నాయి. ఈ ఫలితాలు తమిళనాడు పార్టీలను కొత్త దారిలో నడిపించాయి. డిఎంకెకు వ్యతిరేకంగా ఒక కూటమి అవసరం ఏర్పడింది. దాంతో అన్నాడీఎంకె, బిజెపి కలిసి తిరిగి సమరశంఖం మోగించాయి. ఇక్కడ ప్రధానంగా మోడీకి వ్యతిరేకంగా ఓటింగ్" అనే భావన కన్నా 'డిఎంకెకు వ్యతిరేకంగా' ఓటింగ్‌ను మలచే ప్రయత్నం బిజెపి చేసింది. ఇది బిజెపి దక్షిణ రాజకీయ వ్యూహాలలో ఒక కీలక దశగా నిలుస్తోంది. తాజాగా నాగేంద్రన్‌ను తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా ప్రకటించిన నిర్ణయం వ్యూహాత్మకంగా ఉంది. మద్దతుదారుల్ని ఆకర్షించే నాయకత్వానికి ఆయన అనుగుణంగా ఉండటమే కాదు, తమిళ సంస్కృతి, ఆత్మగౌరవ భావనకు దగ్గరగా ఉండే విధంగా పార్టీని మలచాలనే బిజెపి లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అతి సంప్రదాయవాదాన్ని తక్కువ చేసి, ప్రాంతీయతను ఎక్కువగా ప్రదర్శిస్తూ పార్టీ ప్రజల మధ్యకి వెళుతోంది. అన్నాడీఎంకె బలహీనంగా మారిన నేపథ్యాన్ని అన్వయించుకొని పార్టీ మళ్లీ బలపడాలంటే కేంద్రం మద్దతు అవసరమని అర్థం చేసుకుంది. రాష్ట్రంలో డిఎంకె పరిపాలనపై పెరుగుతున్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని బిజెపితో కలిసే వ్యూహం ద్వారా తమను తిరిగి ప్రజల ఆప్షన్"గా మార్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అదే సమయంలో బిజెపి



కూడా అన్నాడీఎంకె మద్దతు లేకుండా రాష్ట్రంలో భవిష్యత్తు లేదు అనే విషయం గుర్తించి పొత్తుకు సిద్ధమైంది. తమిళనాడు ఓటింగ్‌లో 70శాతం పైగా ఓటుబ్యాంక్ ద్రవిడ్ పార్టీలు, ముఖ్యంగా డిఎంకె,అన్నాడీఎంకె మధ్యే ఉండేది.బిజెపి ఓటువాటా ఇప్పటికీ 5-10శాతం మధ్యేఉంది. కానీ మద్దతు నెమ్మదిగా పెరుగుతుంది. మతపరమైన అంశాలను అధికంగా ఉపయోగించకుండా, అభివృద్ధి, యువత ఆశయాలపై దృష్టి పెట్టడం ద్వారా బిజెపి తన ఆధారం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఇది రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయవచ్చు. డిఎంకె నాయకత్వం పట్ల అసంతృప్తి ఉన్న ప్రాంతాల్లో బిజెపి -అన్నాడీఎంకె కూటమి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి, ధరల పెరుగుదల వంటి అంశాలపై ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు పెరుగుతున్నాయి. మత ప్రాతిపదికపై కాకుండా సామాజిక విధానాల ప్రాతిపదికపై ఈ కూటమి ప్రజలకు ఓటింగ్ ఆప్షన్ ఇవ్వగలదా అన్నదే ప్రశ్న. భారతదేశంలోని ప్రస్తుత రాజకీయం 'ఆలయ్ గేట్ - ప్రగతి గేట్'గా విభజించబడింది. ఇందులో 'ఆలయ్ గేట్' అంటే మతపరమైన నినాదాలు,ఆలయ రాజకీయాలు, హిందుత్వ సిద్ధాంతాలకు మద్దతుగా ఉన్న రాజకీయ సంస్కృతిని సూచిస్తుంది.ఇది ప్రధానంగా బిజెపి ఉపయోగించే ప్రజాకర్షణ వ్యూహాలపై ఆధారపడిన భావన.మరో వైపు 'ప్రగతి గేట్' అనేది అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులు, సామాజిక సంక్షేమం వంటి అంశాల చుట్టూ తిరిగే విధానాన్ని సూచిస్తుంది. ఇది ముఖ్యంగా బిజెపి ప్రస్తుత ప్రచారంలో అభివృద్ధి శిఖరాన్ని చేరుకున్నామని చెప్పేకోణం. ఈ రెండు దేశవ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావం చూపుతున్నాయి. ఒకదానిలో మతపరమైన ఐక్యతకు ప్రాధాన్యం ఉంటే, మరొకదానిలో ఆర్థిక పురోగతికి ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. తమిళనాడులో బిజెపి ఈ రెండింటినీ సమపాళ్లలో మిళితం చేయాలని ప్రయత్నిస్తోంది. మతఛాయలు మితంగా ఉంచి, అభివృద్ధికి మద్దతుగా నిలవాలన్న వ్యూహమే ఈ పొత్తు లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ పొత్తును ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలంటే మీడియా, సోషల్ మీడియా వేదికల్లో బ్రాండ్ నిర్మాణం చాలాకీలకం. మోడీకి తమిళంలో సానుకూల ముద్ర ఏర్పడాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్కృతి, భాష,ప్రాంతీయ గౌరవాన్ని మోడీ ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడాలి. ఇదిఅన్నాడీఎంకెకు బలంగా ఉండే ఓటర్ల మధ్య బిజెపికి మార్గం కల్పిస్తుంది. ఈ పొత్తు తుది ఫలితాలు తమిళ ఓటర్ల చేతుల్లోనే ఉన్నాయి. వాళ్ల ఆశలు, బాధలు, అభిప్రాయాలే రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. అయితే ఈ కూటమి ఒక కొత్త రాజకీయ సమీకరణంగా ఏర్పడి, తమిళనాడు రాజకీయాలేకాకుండా జాతీయ రాజకీయాలకూ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఈ పొత్తు నిలబడాలంటే నమ్మకాన్ని కాపాడుకోవాలి, ప్రజల దైనందిన సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. అప్పుడు మాత్రమే ఇది ఒక శాశ్వతమైన మార్గంగా నిలుస్తుంది. ●

మనవి


ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

# అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి,ఆర్ఎస్ఎస్‌లే..

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు బీజేపీ, ఆర్ఎస్ఎస్ శత్రువులంటూ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మోదీ సర్కార్‌లో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. ఆయన వారసత్వంపై ఎప్పుడూ పెదవి విరిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్ కారణమని, ఆ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారని ఖర్గే తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం ఆశయాలను కాంగ్రెస్ నాశనం చేసిందని హర్యానాలో మోదీ చేసిన వ్యాఖ్యలను ఖర్గే తిప్పికొట్టారు. అసలు అంబేద్కర్ సూత్రాలను మోదీ ఎప్పుడు అవలంబించారు? అని ఖర్గే ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని అన్నారు. ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వలేదని, బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబేద్కర్ మహర్ సమాజానికి చెందిన వాడని, అంటరాని వాడని అన్నట్లు తెలిపారు. 2 సంవత్సరాల క్రితం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడు కాంగ్రెస్ దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. అందులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనేది మా డిమాండ్. అదే మా లక్ష్యం. దీని కోసం మేం చాలా కాలంగా పోరాడుతున్నాం. కానీ మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అహ్మదాబాద్ సమావేశంలో ఆ విషయంపై ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాం అని ఖర్గే చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగం పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంత వరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కులగణన కోసం కాంగ్రెస్ తన గళం వినిపిస్తోంది అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.



# నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు

## బంగ్లా తాత్కాలిక సారథి యూనస్‌కు హసీనా హెచ్చరిక

**ఢాకా, ఏప్రిల్ 14:** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. 'బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమర యోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీలీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి' అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పేరోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలుచేస్తా' అని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతోపాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంటు జారీ అయింది.

# టారిఫ్‌ల నుంచి ఏ దేశానికీ మినహాయింపు లేదు

## చైనాకైతే రాయితీ ప్రసక్తే లేదు:డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా టారిఫ్‌ల నుంచి ఏ దేశానికి మినహాయింపు లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగేసి చెప్పారు. మరీ ముఖ్యంగా చైనాకు ఎటువంటి రాయితీ లభించదని తేల్చేశారు. తన కఠిన వాణిజ్య విధానాన్ని ఆయన ఆదివారం పునరుద్ఘాటించారు. 'మా నుంచి అసంబద్ధమైన వాణిజ్య మిగులు, నాన్ మానిటరీ టారిఫ్ అడ్డంకులు సృష్టించిన ఏ దేశానికి మినహాయింపు లభించదు. ముఖ్యంగా చైనాకు రాదు. ఆ దేశం మాతో దారుణంగా వ్యవహరించింది. శుక్రవారం టారిఫ్ మినహాయింపు ప్రకటించలేదు. ఆ ఉత్పత్తులు 20 శాతం ఫెంటనిల్ పన్ను పరిధిలోకి వస్తాయి. అవి కేవలం ప్రత్యేకమైన టారిఫ్ బకెట్‌లోకి మారాయి. తప్పుడు వార్తలు రాసేవారికి ఇది తెలుసు కానీ, వారు దీనిని రిపోర్టు చేయరు. రానున్న నేషనల్ టారిఫ్ ఇన్వెస్టిగేషన్‌లో సెమికండెక్టర్లు, మొత్తం ఎలక్ట్రానిక్ సామగ్రిని పరిశీలిస్తున్నాం. దీనిని బట్టి దేశీయంగా వీటిని ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని తేలింది. అప్పుడే మనం చైనా చేతిలో బందీగా మారకుండా ఉంటాం. ఆ దేశం అమెరికా ప్రజల శక్తిని దెబ్బతీయడానికి ఉన్న ప్రతీ అవకాశాన్ని వాడుకొంటోంది. దానిని కొనసాగనీయం. ఆ రోజులు ముగిశాయి. అమెరికా స్వర్ణయుగం మొదలైంది. భవిష్యత్తులో పన్ను, నియంత్రణల్లో భారీ మొత్తం మినహాయింపులు లభించనున్నాయి. మన దేశంలోని వస్తువులు తయారుచేసి గతంలో ఇతర దేశాలు ముఖ్యంగా చైనా మనతో ఎలా వ్యవహరించిందో మనం కూడా అలానే చేద్దాం. చివరిగా చెప్పేదేంటంటే మన దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత పెద్దది, మెరుగైంది, బలమైందిగా మార్చనున్నాం. మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అని ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

**మరిన్ని టారిఫ్‌లు:** ఇక అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆదివారం మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ వస్తువులపై ట్రంప్ కార్యవర్గం ఇచ్చిన మినహాయింపులు తాత్కాలికమైనవే అన్నారు. రెండు నెలల్లోపు ప్రకటించనున్న సెమీకండక్టర్ టారిఫ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు. వాటి ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా వాటిపై దృష్టి పెట్టనున్నామన్నారు. 'మాకు సెమీకండక్టర్లు, చిప్స్, ఫ్లాట్ ప్యానల్స్ అవసరం. అమెరికాను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఉంది. మాకు అవసరమైన అన్ని వస్తువుల కోసం మేము ఆగ్నేయాసియాపై ఆధారపడదల్చుకోలేదు. అందుకే వారిని ప్రతీకార పన్నుల నుంచి మినహాయించి.. సెమీకండక్టర్ పన్నుల పరిధిలోకి తీసుకొద్దామని ట్రంప్ అంటున్నారు' అని లుట్నిక్ వెల్లడించారు.

## ట్రంప్ హత్యకు డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను కాల్చిచంపిన యువకుడు

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికాలో డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను ఓ యువకుడు(17) దారుణంగా కాల్చి చంపిన కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నాడని తెలిపింది. అందుకోసం డబ్బులు ఇవ్వట్లేదనే తల్లిదండ్రులపై దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు ఫెడరల్ వారెంట్‌లో అధికారులు వెల్లడించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల నికిటా క్యాసప్ అనే కుర్రాడు, ఫిబ్రవరి 11న తన తల్లి టటియానా, సవతి తండ్రి డొనాల్డ్ మేయర్‌ను తన నివాసంలోనే అతి దారుణంగా తుపాకీతో కాల్చాడు. అనంతరం వారిద్దరూ మృతిచెందారు. ఆ తర్వాత వారి మృతదేహాలతో పాటే నివసించాడు. అనంతరం 14వేల డాలర్ల నగదు, పాస్‌పోర్ట్ తదితర వస్తువులు తీసుకుని ఇంటి నుంచి పరారయ్యాడు. ఘటన జరిగిన కొద్ది రోజులకు నిందితుడి ఇంటి ఈ నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చి చూడగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అనంతరం మార్చిలో కాన్సస్‌లో నిందితుడు నికిటాను అరెస్టు చేశారు పోలీసులు. అనంతరం తమదైన శైలిలో విచారించగా నిందితుడి గురించి సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఆర్థిక అవసరాలు, స్వేచ్ఛకోసమే అతడు తల్లిదండ్రులను చంపినట్లు వెల్లడైంది. అంతేకాకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపేందుకు నికిటా కుట్ర చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అయితే, నిందితుడు పన్నిన దారుణమైన ఈ కుట్ర గురించి తల్లిదండ్రులకు తెలియడం వల్లనే వారిని నికిటా చంపేసినట్లు తెలిసింది. వారిని చంపిన తర్వాత ఆ నిందితుడు ఓ డ్రోన్, ఇతర పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడని దర్యాప్తులో తెలిపింది. అధ్యక్షుడిని అంతమొందించే ప్లాన్ ఓ రష్యా వ్యక్తితో కలిసి నిందితుడు వేసినట్లు తెలుస్తోంది. టిక్‌టాక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో ఇతడు సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అధ్యక్షుడిని చంపేసిన తర్వాత ఉక్రెయిన్ పారిపోవాలని నిందితుడు ప్లాన్ వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సంచలన కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.



## ట్రంప్‌కు షాకిచ్చిన చైనా

### ప్రధాన ఖనిజాల ఎగుమతులు నిలిపివేసిన డ్రాగన్

**బీజింగ్, ఏప్రిల్ 14:** అమెరికా చైనాలమధ్య ట్రేడ్ వార్ మరింత తీవ్రం అయింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతిచేయడం చైనా నిలిపివేసింది. దీనితో పశ్చిమదేశాల్లో ఆయుధాలు ఎలక్ట్రానిక్స్, ఆటో మొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలు చైనా రూపొందిస్తోంది. అప్పటివరకూ చైనా పోర్టులనుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసారు. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్యయుద్ధానికి ప్రతిస్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఖనిజాల్లో సుమారు 90 శాతం చైనానుంచే వెళుతున్నాయి. ఈనెల 2 నుంచి చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం ట్యారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. వీటినికాకుండా పర్మనెంట్ మాగ్నెట్లు ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేసారు. ఈ లోటును భర్తీచేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది.అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముందిరితే ఇలాంటి చర్యలుచేపడతామని చైనా ఎప్పటినుంచో చెపుతోంది.



## అయ్యప్ప బంగారులాకెట్లు పంపిణీ ప్రారంభం

### మొదటి లాకెట్ ఆంధ్రప్రదేశ్ భక్తుడికే..

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** అయ్యప్ప రూపంలో ఉన్న బంగారు లాకెట్ల పంపిణీ సోమవారం విషు పర్వదినం సందర్భంగా ప్రారంభించింది. శబరిమల ఆలయం గర్భ గుడిలో ఉంచి పూజించిన బంగారు లాకెట్ల పంపిణీని కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రారంభించారు. దీంతో చాలాకాలంగా ఉన్న అయ్యప్ప భక్తుల డిమాండ్ నేరవేరిందని బోర్డు తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడికి మంత్రి వాసవన్ మొదటి లాకెట్ అందజేశారు. ఆ తరువాత శబరిమల తంత్రి (ప్రధాన పూజారి) కందరారు రాజీవరు, టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్, బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ మిగిలిన భక్తులకు లాకెట్లను పంపిణీ చేశారు. అయ్యప్ప లాకెట్లను 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాములలో సైజుల్లో తయారు చేసినట్లు టీడీబీ తెలిపింది. 2గ్రాముల బంగారు లాకెట్ ధర రూ. 19,300 గా నిర్ణయించారు. 4గ్రాముల లాకెట్ ధర రూ.38,600, 8గ్రాముల బరువున్న బంగారు లాకెట్ ధర రూ.77,200 అని టీడీబీ తెలిపింది. బుకింగ్ ప్రారంభమైన రెండు రోజుల్లోనే మొత్తం 100 మంది భక్తులు లాకెట్లను బుక్ చేసుకున్నారని టీడీబీ ప్రకటనలో పేర్కొంది. అయ్యప్ప భక్తులు ఈ బంగారు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు ఇంతకుముందు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వొమ్ పరిపాలనా కార్యాలయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవచ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భ గుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలాచేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. మలయాళ క్యాలెండర్‌ప్రకారంసంవత్సరంలోని తొలి మాసం పేరు మెడమ్. ఈ నెలలోని మొదటి రోజే విషు. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది.

# వక్ఫ్ ఆందోళనలతో ముర్షిదాబాద్‌లో భయం..భయం!



**ముర్షిదాబాద్, ఏప్రిల్ 14:** వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ బంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. కొత్తగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సుతి, ధులియాన్, సంసేర్‌గంజ్, జంగీపూర్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు, హైకోర్టు ఆదేశాల మేరకు తీశీనీ బలగాలను కూడా మోహరించారు. ఉన్నతాధికారులు రాత్రంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. హింసకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మరో 12 మందిని అరెస్టు చేశారు. వీరితో కలిపి ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 150కి చేరినట్లు సీనియర్ అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపివేసినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వివరించారు. 400 కుటుంబాలు పక్క జిల్లాకు ముర్షిదాబాద్‌లో హింసాత్మక ఘటనల తర్వాత ఓ వర్గానికి చెందిన వారు భయంతో మరో ప్రాంతానికి తరలి వెళుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాదాపు 400 కుటుంబాలు ధులియాన్ నుంచి సమీపంలోని మాల్దా ప్రాంతానికి తరలివెళ్లారని బంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి ఎక్స్‌లో పోస్టు చేశారు. బాధితులంతా స్థానిక నదిని దాటుకోని మాల్దా జిల్లాలోని బైస్నాబ్‌నగర్ ఉన్న ఓ పాఠశాలలో తలదాచుకుంటున్నారని తెలిపారు. ఓ వర్గంపై క్రమంగా తప్పుకుండా దాడులు జరుగుతున్న నేపథ్యంలో బంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న జిల్లాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించాలని బీజేపీ ఎంపీ జోతిర్మయి సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణ, నదియా జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు 86 కుటుంబాలకు చెందిన ఇళ్లు, దుకాణాలను ధ్వంసం చేయడంతో పాటు లూటీ చేశారని ఆరోపించారు. ముర్షిదాబాద్‌లో శాంతిని నెలకొల్పేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ ఇషా ఛౌదురీ ఖాన్ కోరారు. శాంతిని పునరుద్ధరించడానికి అన్ని వర్గాల నాయకులను, పార్టీలను ఏకతాటిపైకి తీసుకరావడం కీలమని అన్నారు.

# అరేబియా తీరంలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**అహ్మదాబాద్, ఏప్రిల్ 14:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సీజీ డేరింగ్ ఆపరేషన్ చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్‌తో కలిసి రూ.1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు సోమవారం ఐసీజీ అధికారులు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మెథాంఫెటమైన్ గా అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తును ఏటీఎస్‌కు అప్పగించారు. కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, స్మగ్లర్ల కార్యకలాపాలపై ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు సమాచారం అందింది. అనంతరం ఏప్రిల్ 1213 అర్ధరాత్రి గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఏటీఎస్‌తో కలిసి ఆపరేషన్ చేపట్టింది ఐసీజీ. బోటుపై వెళ్తున్న స్మగ్లర్లను చీకట్లో కోస్ట్‌గార్డ్ నౌక వెంటాడింది. తమ వైపు సమీపిస్తున్న ఐసీజీ నౌకను చూసిన స్మగ్లర్లు డ్రగ్స్‌ను సుముద్రంలో పారేసి ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌ను దాటి వెళ్లిపోయారు. అయితే, స్మగ్లర్ల బోట్‌ను గుర్తించే సరికి అది ఐఎమ్‌బీఎల్‌కు సమీ పంలో ఉందని, అందుకే వారు తప్పించుకునేం దుకు అవకాశం ఏర్పడిందని కోస్ట్‌గార్డ్ తెలిపింది. ఆ తర్వాత కోస్ట్ గార్డ్ సిబ్బంది రంగంలోకి దిగి అత్యంత ప్రతికూల, చీకటి వాతావరణంలో డ్రగ్స్‌ను సముద్రం నుంచి బయటకు తీశాయని వెల్లడించింది. తదుపరి విచారణ కోసం సీజ్ చేసిన మెటీరియల్‌ను ఐసీజీ ద్వారా పోరు బందర్‌కు తరలించినట్లు పేర్కొంది.

ఇటీవలి కొన్నేళ్లలో ఐసీజీ, ఏటీఎస్ 13 విజయవం తమైన ఆపరేషన్లలో భాగమయ్యాయని వెల్లడించింది. గతేడాది నంబర్‌లో కూడా ఐసీజీ భారీ అపరేషన్ చేపట్టింది. అండమాన్ నికోబార్ తీరంలో కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నారు. ఫిషింగ్ బోటు నుంచి ఆరు టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుబడటం ఇదే తొలిసారి. 6,000 కిలోల మెథాంఫేటమిన్‌నుతరలిస్తున్న బోటును సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కె ట్‌లో కోట్ల రూపాయల విలువ చేసే మెథాం ఫేటమిన్‌ను 2కిలోల చొప్పున 3 వేల ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 23న కోస్ట్ గార్డ్ డోర్నియర్ విమానం పైలట్ సాధారణ పెట్రోలింగ్‌లో ఉన్నప్పుడు, పోర్ట్ బ్లెయిర్ నుంచి దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారెన్ ద్వీపంలో ఒక ఫిషింగ్ బోటు అనుమానాస్పద కదలికను గమనించినట్లు డిఫెన్స్ అధికారి తెలిపారు. దాడిచేస్తే భారీ మొత్తంలో ఉన్న మెథాఫెంటమిన్ బయటపడింది.

# నాకుటుంబ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా..

## ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. నేను రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తే, కచ్చితంగా నా కుటుంబ సభ్యుల ఆశీస్సులతో వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. నాకు గాంధీ కుటుంబంతో ఉన్న అనుబంధం వల్లనే రాజకీయాలతో సంబంధం ఏర్పడింది. చాలా సంవత్సరాలుగా పలు రాజకీయ పార్టీలు నన్ను రాజకీయాల్లోకి లాగడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో లేదా ఇతర రాజకీయ గొడవల సమయంలో నా పేరును బాగా వాడుకుంటుంటాయి. ప్రియాంక నుంచి చాలా నేర్చుకున్నా. నా కుటుంబం నుంచి,ముఖ్యంగా నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీ నుంచి చాలా నేర్చుకున్నా. వాళ్లు పార్లమెంట్‌లో చాలా చక్కగా పనిచేస్తున్నారు. నేను ఎప్పుడూ ప్రియాంక పార్లమెంట్‌లో ఉండాలని కోరుకున్నాను. ఇప్పుడు ఆమె ఎంపీగా ఉంది. చాలా కష్టపడి పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ నన్ను రాజకీయాల్లో



తేవాలని నిర్ణయిస్తే, విభజన శక్తులతో పోరాడడానికి, దేశాన్ని లౌకికంగా ఉంచడానికి కృషి చేస్తా. ఇందుకోసం పార్లమెంట్‌లో మరిన్ని గొంతుకలు అవసరం అని నేను అర్థం చేసుకున్నా. నా కుటుంబ సభ్యులతో ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా. క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో, ఏ మార్పు అవసరమో నాకు చాలా అవగాహన ఉందని వారికి తెలుసు.ట్యాంక్ రుణాల ఎగవేత కేసులో ప్రధాన నిందితుడిగా ఉండి, దేశం నుంచి పారిపోయిన వ్యాపారవేత్త మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేయడంపై రాబర్ట్ వాద్రా తనదైన రీతిలో స్పందించారు. మెహుల్‌ను అరెస్ట్ చేయడం మన దేశానికి చాలాపెద్ద విషయం. అయితే అరెస్ట్ చేయడం ముఖ్యమైనదే అయినప్పటికీ, అతను దోచుకున్న సొమ్మును తిరిగి వసూలు చేయడం, నష్టపోయిన వ్యక్తులకు తగిన విధంగా పరిహారం అందించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలి. నీరవ్ మోదీ సహా, ఆర్థిక నేరస్థులను తిరిగి భారత దేశానికి రప్పించాలి. నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేలా చూడాలి అని రాబర్ట్ వాద్రా అన్నారు. 65ఏళ్ల వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.13,850 కోట్ల రుణం తీసు కుని ఎగ్గొట్టాడు. ఇతని మేనల్లుడు నీరవ్ మోదీ కూడా ఈ మోసంలో ప్రధాన పాత్రధారిగా ఉన్నాడు. వీరిద్దరి గురించి సీబీఐ, ఈడీలు గాలి స్తున్నాయి. 2018 జనవరి 2న భారతదేశం నుంచి పారిపోయిన మెహుల్ ఛోక్సీని బెల్జి యంలో సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.

# జడ్జిని దొంగగా చూపించిన పోలీస్

**లక్నో, ఏప్రిల్ 14:** ఒక పోలీస్ అధికారి ఏకంగా జడ్జిని దొంగగా పేర్కొన్నాడు. ఆ చిరునామాలో వెతికినా కనిపించలేదంటూ కోర్టుకు నివేదిక ఇచ్చాడు. ఆ న్యాయమూర్తి ఇది చూసి కంగుతిన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆ పోలీస్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2012లో రాజ్‌కుమార్ అలియాస్ పప్పుపై దొంగతనం కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ కాకుండా అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. పలుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో రాజ్‌కుమార్‌ను నేరస్థుడిగా ప్రకటించి సంబంధిత సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నగ్మా ఖాన్ పోలీసులను ఆదేశించారు. కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) బన్వరీలాల్ కోర్టు ఉత్తర్వుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దానిని పూర్తిగా చదవకుండానే కోర్టుకు నివేదిక ఇచ్చాడు. నిందితుడి పేరుకు బదులు న్యాయమూర్తి నగ్మా ఖాన్ పేరును ప్రస్తావించాడు. ఆ చిరునామాలో వెతికినప్పటికీ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నిందితుడ్ని కనుగొనలేకపోయినట్లు అందులో పేర్కొన్నాడు. మరో వైపు మార్చి 23న ఈ కేసుపై కోర్టులో విచారణ జరిగింది. ఎస్ఐ బన్వరీలాల్ కోర్టుకు సమర్పించిన నివేదిక చూసి న్యాయమూర్తి నగ్మా ఖాన్ గందరగోళం చెందారు. నిందితుడి పేరు



బదులు తన పేరు ఉండటం చూసి ఆమె షాకయ్యారు. ఆ పోలీస్ అధికారి నిరక్ష్యం పై మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధి కారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ బన్వరీలాల్‌ను సస్పెండ్ చేశారు. ఆయనపై శాఖాపరంగా దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా... రాష్ట్ర మంత్రి రామానాయుడు



**ప్రభాతవార్త పాలకొల్లు :**
అంబేద్కర్ స్ఫూర్తితో చింతపర్రు అరుంధతి పేటలో అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్లాబ్ నిర్మాణ పనులను ఆ ప్రాంత ఎస్సీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్లాబ్ సెంట్రింగ్ పనుల్లో మంత్రి రామానాయుడు స్వయంగా పైకి ఎక్కి, చెక్కలు అమర్చి, మేకులు కొట్టే పని చేశారు. ఐరన్ కటింగ్ చేసి భుజంపై ఎత్తుకొని పనుల వద్దకు చేర్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సెంట్రింగ్ కార్మికులతో పనిలో మమేకమయ్యారు . మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళల్లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆ రోజే ఆయన నియోజకవర్గంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలన్నింటికీ స్లాబులు వేసి నీడ కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే అంబేద్కర్ జయంతి రోజున విగ్రహ స్లాబ్ పనుల్లో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని చెప్పారు. మహనీయుల విగ్రహాల స్థాపన, వాటి పరిరక్షణ పనుల్లో స్వయంగా పాల్గొంటే ఎంతో ఆనందం , సంతృప్తిని ఇస్తుందన్నారు. ఏ పని నైనా ఆదేశాలు ఇచ్చి చేయించడం కంటే ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో అంబేద్కర్ జయంతి వేడుకలను సంవత్సరం పొడవునా ఘనంగా నిర్వహించానన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో . అంబేద్కర్ భావజాలానికి పీ 4 విధానానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ వాదిగా ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సవరపు



వెంకటేశ్వర్లు, మెరుపే కిషోర్, కొండేటి బుద్ధుడు, లక్కవరపు పెద్ద శీను, కొండేటి మురళి, భరతల బాలయ్య, ఉప్పు శ్రీను, తానేటి నాగరాజు, సబ్బితి శ్రీకాంత్, వాసా మల్లికార్జున రావు, వీరమల్లు శ్రీనివాస్, తాళం అన్నపూర్ణ, కోడి విజయ భాస్కర్, కొండేటి నరేష్, గుమ్మాపు పెద్దిరాజు, చిర్రా రఘుబాబు, పెచ్చెట్టి బాబు, జీవి తదితర పాల్గొన్నారు.

**వాడవాడలా జయంతి వేడుకలు**

పాలకొల్లు నియోజకవర్గం లో వాడ వాడలా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ గాంధీ బొమ్మల సెంటర్, పూలపల్లి అంబేద్కర్ భవనం, పూలపల్లి సెంటర్, 10, 16 వార్డుల్లో, ఆగరు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి రామానాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటమ నాయకులు, ఆయా ప్రాంతాల ఎస్సీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం నగరాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరిపారు. ఆయన ఆశయాలను ఆలోచనలను చాటి చెప్పారు. ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు కేంద్ర పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ జిల్లా కలెక్టర్ లు చదలవాడ నాగరాణి, ధాత్రి రెడ్డి పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.
ప్రభాతవార్త డెస్క్







# చాట్రాయి జూనియర్ కళాశాలలో 100 శాతం ఫెయిల్

**చాట్రాయి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**
చాట్రాయి మండలం చిన్నంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటుచేసిన జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థినిలు అందరూ ఫెయిల్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి సరైన లెక్చరర్లను నియమించకపోవడంతో విద్యార్థులు మొత్తం పరీక్షలు తప్పినట్టు తెలుస్తోంది. చిన్నంపేట జూనియర్ కళాశాలలో 20 మంది సీఈసీ కోర్సు చదువుతుండగా ఆరుగురు ఎంపీసీ కోర్సును ఎంచుకున్నారు. చాట్రాయి మండలంలో వివిధ హైస్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇంటర్మీడియట్ పాఠ్యాంశాలు బోధించేందుకు నియమించడంతో 26 మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అడ్డుకట్ట పడినట్టు అయింది. కేవలం జూనియర్ కళాశాల ప్రారంభించాలని ఉద్దేశం తప్ప విద్యార్థులకు మంచి బోధన కల్పించి ఉత్తీర్ణతా శాతం పెంచాలని ఆలోచన ఉన్నతాధికారులు చేయకపోవటమే దీనికి నిదర్శనంగా పలువురు చెప్తున్నారు. కొత్తగా పెట్టిన కళాశాలలో చదివితే ఉత్తీర్ణత కాలేమనే ఉద్దేశం విద్యార్థులలో ఉన్నప్పటికీ అధికారుల ఒత్తిడికి లోనై 26 మంది విద్యార్థులనిలు కళాశాలలో జాయిన్ అయ్యారు. అయితే నూతనంగా పెట్టిన కళాశాలపై ఉన్నతాధికారులు సైతం దృష్టిపెట్టకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారింది. ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారు,విద్యార్థులు ఏ మేరకు చదువుతున్నారు అనే విషయం పై ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ఉన్నతాధికారులు ఏ ఒక్కరు పరిశీలించిన దాఖలాలు లేవు. కళాశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మొక్కుబడిగా పాఠాలు చెప్పారని విమర్శలు కూడా వినవస్తున్నాయి. కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జాయిన్ అయినా మొత్తం విద్యార్థులు ఫేయిల్ అవటంతో ఈ ఏడాది కొత్తగా ఎవరూ జాయిన్ అయ్యే పరిస్థితి ఉండదని అభిప్రాయం ప్రతినోటా వినపడుతుంది. ప్రభుత్వం కళాశాలలో ఏర్పాటు చేయడం దీనిపై నిఘా లేకపోవడం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అడ్డుకట్టగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.



# అంబేద్కర్ కు ఘన నివాళి







**ప్రభాతవార్త నరసాపురం :**
నరసాపురం నియోజవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా జరిపారు . ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా, నరసాపురం పట్టణంలోని మిషన్ హై స్కూల్ రోడ్, అంబేద్కర్ సెంటర్, చలవపేట, వై.ఎన్. కాలేజీ సమీపం, మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్, పాతకాలవ మరియు ఇంజేటి వారి పాలెంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా, నరసాపురం మండలంలోని నక్క వారి పాలెం, మల్లవరం, మల్లవరం లంక, సరిపల్లి ,చిట్టవరం, వేములదీవి ఈస్ట్ గ్రామాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు మరియు రుస్తుంబాద్ హైవేలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం అందరికీ ఆదర్శం కావాలి. ఆయన కలల సామాజిక న్యాయ సమాజం నిర్మాణమే ధ్యేయంగా ఉండాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్, వర్ధనపు ప్రసాదు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, బందేల రవీంద్ర ,గుబ్బల మారాజు, మైల వసంతరావు, గంట కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, వట్టిప్రోలు సతీష్ సోడాధసి శ్రీధర్, జోస్సీ, తోట అరుణ బొమ్మిడి కృష్ణమూర్తి సూర్యకుమారి పెమ్మాడి సుధాకర్, కుసుమ కిరణ్ మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పౌరసమాజ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# కైకలూరులో గాలి వాన బీభత్సం స్తంభించిన విద్యుత్

**కైకలూరు ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):**
కైకలూరు నియోజకవర్గంలో ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గాలివాన బీభత్సం సృష్టించింది. విపరీతమైన గాలులకు తోడు వడగండ్ల వర్షం పడటంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో సోమవారం కూడా విద్యుత్ ఏ నోట చూసిన కరెంటు నిలుపుదల అయిందని ఎప్పుడు వస్తుందని వినియోగదారులు ఆందోళన చెందారు.కైకలూరు మండలంలోని పలు గ్రామాల్లో అక్కడకక్కడ భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగి పడడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కైకలూరు శ్యామలంబ దేవస్థానం సమీపంలోని విద్యుత్ సరఫరా తీగలు తెగిపడడంతోపాటు భారీ భవంతులకు అమర్చిన గాజు అద్దాలు పూర్తిగా ధ్వంసమైయ్యాయి. ఈ క్రమంలో కైకలూరు రైల్వే స్టేషన్లో ఆగి ఉన్న పూరి తిరుపతి ఎక్స్ప్రెస్ రైలుపై భారీ వృక్షం కూలడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఏమి జరిగిందో తెలియక భయాందోళనలకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్టేషన్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. హుటాహుటిన సిబ్బందితో రైలు పై పడిన వృక్షాన్ని తొలగించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. రైలుకదిలే మార్గం లేకపోవడంతో 3 గంటలకు పైగా ప్లాట్ ఫారంపై నిలిచి ఉంది. అదేవిధంగా కైకలూరు పట్టణంలోనే కరకట్ట కాలనీ నందు చిన్నపాటి గుడిసెలు గాలివానకు రేకులు ఎగిరి విరిగి పడిపోవడం జరిగింది. దాదాపుగా 7 ఇల్లు తీవ్రంగా కూలిపోయాయి. ఎక్కడ తల దాచుకోవాలో తెలియక



నివాసుదారులు ఇబ్బందులకు గురయ్యారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# నేలనంటిన దాళ్వా పంట కష్టం

**ప్రభాతవార్త నరసాపురం :**
గత రాత్రి కురిసిన వర్షం ఈదురు గాలుల వల్ల నరసాపురం మొగల్తూరు ఎలమంచిలి పాలకొల్లు మండలాల్లో దాల్వా వరి పంటకు తీరని నష్టం వాటిల్లి నది. పక్షం రోజుల్లో కోతలు పూర్తయ్యే దశలో వర్ష బీభత్సం రైతులను నిండా ముంచింది. చేలు ఆరగట్టుకుని కోతలకు ఉపక్రమించే సమయంలో ప్రకృతి తాండవం రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఎకరాకు 50 బస్తాలు అవుతాయి అనుకున్న దశలో వర్షం ఈదురు గాలులు చేలను పడగొట్టి రైతులను నాశనం చేసింది. వరితో పాటు మామిడి పంటకు కూడా నష్టం వాటిల్లింది. నరసాపురం మొగల్తూరు మండలాల్లో వేలాది ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఉప్పు రైతులను కూడా వర్షం నిరాశపరిచింది. తీర ప్రాంతంలో వాతావరణం పెను మార్పులకు గురవుతోంది. ఏ రాత్రివేళ ఎంతటి వర్షం పడుతుందోనని రైతుల అదిరిపోతున్నారు. అసలు గింజలు చేతికి వస్తాయా లేదా అని అనుమానం కలుగుతోంది. కోట్లాది రూపాయల పంట చేతికి రాకపోతే రైతులు కుదేలు అవటం ఖాయం. ఇప్పటికే 20% నష్టపోయారు. కోతలు కోయించి ధాన్యం గట్టుకు తేవాలంటే ఏ ఒక్క రైతుకు సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీరంలో మాత్రం కారు మబ్బులు పొంచి ఉన్నాయి.



# అంబేద్కర్ అందరివాడు

## -టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు లాజర్ అబ్బదాసరి ఆధ్వర్యంలో రక్తదానం.

**తణుకు, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :**
నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాలు అన్ని వర్గాల వారికి ప్రయోజనాకారిగా ఉన్నాయని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు లాజర్ అబ్బదాసరి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా లాజర్ తన మిత్రులతో కలసి స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆద్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఆదర్శమూర్తి అంబేద్కర్ అనే అంతటి మహానుభావుని జన్మదినం పురస్కరించుకొని రక్తదానం చేయటం ఎంతో కొంత రుణం తీర్చుకునే అవకాశం అని వ్యాఖ్యానించారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన లాజర్ అబ్బ దాసరి యువసేన మిత్రులందరినీ పలువురు అభినందించారు ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ సమన్వయకర్త పెండ్యాల సూర్య ఆధ్వర్యంలో నిర్వహించారు.




# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రకాశం చౌక్ వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ వేసిన దారిలో దేశ అభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ వారి ఆశయాల నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఏపీఐఐసీ చైర్మన్,టీడీపీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ,బిజెపి భీమవరం మండల అధ్యక్షులు అడబాల శివ,పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నాను.



# కోవెలలో తిరుమంజనోత్సవం



**ప్రభాతవార్త నరసాపురం :** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు భాగంగా అలంకర తిరుమంజనం కార్యక్రమం స్థానాచార్యులు కె. వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి మోహన రామాచార్యులు మరియు అర్చకులు జరిపించారు. శ్రీ ఆది కేశవ స్వామివారు ఉత్సవాల్లో భాగంగా శేషవాహనోత్సవం ఆలయ తిరువీధుల్లో వాహనోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణ రావు, కార్య నిర్వహణ అధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్ పాల్గొన్నారు భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మావుళ్ళమ్మను దర్శించుకున్న కలెక్టర్ చదలవాడనాగరాణి



**భీమవరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ పశ్చిమ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందించారు.



నరసాపురం వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిపారు. మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పట్టణ అధ్యక్షులు కామన బుజ్జి వైసీపీ నాయకులు పాల్గొనారు.
ప్రభాతవార్త నరసాపురం



నరసాపురం బార్ అసోసియేషన్ లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు చేగొండి బాలాజీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ నాయుడు ప్రధాన కార్యదర్శి రంప పుల్లాజీ కార్యదర్శి కే శేఖర్ పోలిశెట్టి బాబ్జి పోలిశెట్టి రఘురాం ఎర్రం శెట్టి ఫణి పోలిశెట్టి సూరిబాబు దొంగ సుభాష్ బాబు తదితరులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను వివరించారు.
ప్రభాతవార్త నరసాపురం

# శ్రీరామ్ రెడ్డిని పరామర్శించిన చెరుకువాడ



పెనుమంట్ర, ఏప్రిల్-14, (ప్రభాతవార్త): మండలం మార్టేరు గ్రామంలోని శివరావుపేట గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ కోణాల శ్రీరామ రెడ్డి తనయుడు కోణాల రవికృష్ణారెడ్డి ఇటీవల ఆకస్మిక మరణం చెందారు. వారి తండ్రి కోణాల శ్రీరామ రెడ్డిని ఆచంట మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి శ్రీ రంగనాథ రాజు తనయుడు నరేష్ రాజు పరామర్శించి శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. యువ నాయకులు నరేష్ రాజు వెంట వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మార్టేరు గ్రామ ఉప సర్పంచ్ కర్రీ వేణు బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొప్పూరి బ్రహ్మేశ్వర్ రెడ్డి, మార్టేరు గ్రామ సర్పంచ్ మట్టా కుమారి రాము, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు చిర్ల సత్యనారాయణ రెడ్డి, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ తమనంపూడి వెంకట సత్యనారాయణ రెడ్డి (టీవీ రెడ్డి), తమనంపూడి ఈశ్వరరెడ్డి, కనకదుర్గ దేవి గుడి దేవస్థానం మాజీ చైర్మన్ పాలసత్తి సోమిరెడ్డి తదితర నాయకులు పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అట్టహాసంగా అంబేద్కర్ జయంతి



చాట్రాయి, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త): చాట్రాయి మండలంలో అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. మండలంలోని చనుబండ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నక్కా రాములు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకరాము మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అభివర్ణించారు. పేదవాడికి సైతం పదవులు, ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయంటే నాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా చనుబండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోరంపూడి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను కొని ఆడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతీయులు ఏ విధంగా మెలగాలో మార్గదర్శకాలు రూపొందించిన మహా మనిషి అంబేద్కర్ అని చెప్పారు. చిన్నంపేట గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఆనందం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమక్షంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జనార్ధనవరం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దారా రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మండలంలో అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని అంబేద్కర్ సెంటర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత గౌరవ డా.BR అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచడం జరిగింది. బడుగు బలహీన వర్గాలందరికి రాజ్యాంగ సృష్టికర్త అని, అన్ని వర్గాలకు సర్వసత్యాక సార్వభౌమాధికారం ఉండాలని రాజ్యాంగాన్ని రూపకల్పన చేయటం జరిగిందని వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి గేరా చక్రి మరియు బుడిపిటి జాన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలొ కురివెల్ల రమేష్, అర్జ మనోహర్, కేశగాని శ్రీనివాసరావు, కొక్కెరపాటి రవీంద్ర, సంగీతరావు, రాజశేఖర్, సుమన్, శివరామకృష్ణ, సత్యనారాయణ, భీమయ్య, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. తాహసిల్దార్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలోనూ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలేజీలో ఆ గ్రూప్ కి ఏమైంది ?




వేలేరుపాడు, ఏప్రిల్ 13, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలో పదో తరగతి పరీక్షలను మొత్తం 133మంది విద్యార్థులు రాయడం జరిగింది. మరికొన్ని రోజుల్లోనే వాటికి సంబంధించిన ఫలితాలు వెలువడనున్నాయి. ఇంటర్ లొ ఏ గ్రూపు తీసుకోవాలనే దానిమీద తల్లిదండ్రులు విద్యార్థులు మదన పడుతూ ఉంటారు. పిల్లలకు నచ్చినటువంటి గ్రూపులో జాయిన్ చేయడం వల్ల సబ్జెక్టుపై పూర్తిగా అవగాహన కలిగి భవిష్యత్తులో మంచి జాబులు చేస్తారని తల్లిదండ్రులు ఆలోచన చేస్తారు. ఇదిలా ఉంటే వేలేరుపాడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025- 26 గాను ఓన్లీ మూడు గ్రూపులు మాత్రమే జాయిన్ చేసుకుంటూ ఉన్నారు. ఈ సంవత్సరం నుంచి ఎంపీసీ గ్రూపును తీసేసినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వంలో ఎన్నో పెట్టుబడులతో భారీ పరిశ్రమలు రాష్ట్రానికి వెల్లువలా వస్తూ ఉన్నాయి, అట్టి పరిశ్రమల్లో జాబులు చేయాలంటే తప్పనిసరిగా విద్యార్థి ఎక్కువ శాతం ఇంజనీరింగ్ ( బీటెక్ )కంప్లీట్ చేసి ఉండాలి. దానికోసం ముందుగా ఎంపీసీ(గణితం) గ్రూపు చదివి ఉండాలి. అలాంటి ప్రాధాన్యత కలిగిన గ్రూపును ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి తొలగించారు. ఎంపీసీ గ్రూపు చదవాలని ఇంట్రెస్ట్ ఉన్న విద్యార్థులు బయటకు వెళ్లి డబ్బులు కట్టలేక అదేవిధంగా వాతావరనానికి అలవాటు పడలేక ఇదే కాలేజీలో ఇష్టంలేని వేరే గ్రూపులో జాయిన్ అవ్వాల్సి వస్తుంది, అది వాళ్ళ భవిష్యత్తు మీద ప్రభావాన్ని చూపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎంపీసీ గ్రూపును ప్రవేశపెట్టి దానికి తగ్గట్లు ఫ్యాకల్టీని నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుచున్నారు.

# అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని స్థానిక హరిజన పేట లోని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి జెట్టి గున్నాథ రావు మేడవరపు విద్యాసాగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి ఆంజనేయులు, పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిటిక అచ్యుతరామయ్య, మైనార్టీ నాయకులు అక్బర్ ,కౌన్సిలర్లు ఉగ్గం దుర్గాప్రసాద్ ,నేకూరి కిషోర్ ,ఎల్వీఆర్ ముప్పిడి శ్రీనివాసరావు ,బత్తిన చిన్న ,పెసరగంటి త్రిమూర్తులు, కో ఆప్షన్ సభ్యులు, ఐజి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అంబేద్కర్ రిజర్వేషన్ ఫలితంలో ఈరోజున నేను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నానని, రాజ్యాంగం బీసీలకు ఎస్టీలకు ఎస్సీలకు ఎంతో మేలు జరిగిందని ఆమె తెలిపారు. గుర్నాథ్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన బాటలో అందరూ నడవాలని కోరారు.

# నా వెంట మీరు ఉండండి... మీ వెంట నేనుంటా -ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, ఏప్రిల్-14, (ప్రభాతవార్త: నా వెంట మీరు ఉండండి... మీ వెంట నేనుంటా..., నేను మీ ఎమ్మెల్యేని, మీ అందరికీ అండగా ఉంటానని పోలవరం శాసనసభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అ న్నారు. మండల కేంద్రం జీలుగుమిల్లి రామన్నపాలెంలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ నాయకులు తలారి సతీష్ మాట్లాడుతూ జీలుగుమిల్లి కూడలిలో ఏర్పాడునున్న రింగులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే చిర్రి గెలవగానే తమ రామన్నపాలెంలో ప్రతి వీధిని సిసి రోడ్డుగా మార్చారని, ఇంతవరకు తమ గురించి ఏ ప్రభుత్వం ఏ నాయకుడు పట్టించుకోలేదని అన్నారు. అదేవిధంగా రామనపాలెంలో సామాజిక భవన నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జీలుగుమిల్లి రింగులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. దళితుల కోసం సామాజిక భవనం మంజూరుకు కృషి చేస్తానన్నారు. తాను మీ ఎమ్మెల్యేనని, మీ అందరి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం అని అన్నారు. అనంతరం గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, ఎండల టిడిపి అధ్యక్షులు సాయి, మాజీ జెడ్పిటిసి బాసిన రాజబాబు, కందుల ప్రకాష్ మాస్టారు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సి.ఇ. అధ్యాపకునికి డాక్టరేట్



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నరసాపురం మండలంలో, సీతారామపురం గ్రామములోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో ఇ.సి.ఇ. విభాగములో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేయుచున్న శేఖర్ దిద్దే డాక్టరేట్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. ఈయన డాక్టరేట్ ఆంధ్రరాష్ట్రానికి చెందిన "కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యూనివర్సిటీ నుండి వైస్ ఛాన్స్ లర్ డా.పార్ధసారధి వర్మ చేతుల మీదుగా శేఖర్ దిద్దే పి.హెచ్.డి. పట్టా అందుకున్నారు. డాక్టర్ సంపద్ కుమార్ పాండా మరియు ప్రొఫెసర్ ఆర్.ఎస్. ధూభే పర్యవేక్షణలో "డవలప్ మెంట్ ఆఫ్ హై-ఫ్రీక్వెన్సీ మైక్రో స్ట్రిప్ పేట్చ్ ఏంటీనాస్ ఫర్ ఎస్ సి మరియు ఎక్స-బే%శీ%డ్ అప్లికేషన్స్ యూసింగ్ ఎఫిసిఎంట్ సిరామిక్ సబ్ స్ట్రేట్స్" అనే అంశం పై చేసిన పరిశోధనలో శేఖర్ ఆరు సైన్స్ సైటేషన్ ఇండెక్స్ పత్రాలు మూడు స్కోపస్ బేస్డ్ పత్రాలు మరియు ఒక ఇండియన్ పేటెంట్ ప్రచురించారన్నారు. ఈ సందర్భముగా స్వర్ణాంధ్ర విద్యా సంస్థల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ , ట్రెజరర్ కొండవీటి వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.గోపీచంద్, వివిధ విభాగాధిపతులు మరియు స్వర్ణాంధ్ర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్డులతో పాటు కె.ఎల్.యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.సుబ్బారావు తదితరులు డాక్టరేట్ పొందిన డా.శేఖర్ దిద్దేను అభినందించినారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు స్థానిక జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ నాయకులు కరాటం ఉమామహేశ్వర రావు స్థానిక ఆర్ టి సి కాంప్లెక్స్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య మాట్లాడుతూ అందరివాడి గా అంబేద్కర్ ను కొందరివాడిగా మార్చటం బాధాకరమని అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు అందరికీ చేరే విధంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చింతల నాని , వలవల తాతాజీ, గురుజు ఉమామహేశ్వరి, ఆకుల రాకేశ్, ఉక్కుర్తి సీతారాం, దెందుకూరి రాజి, పోకల భాగ్యలక్ష్మి, షేక్ హసీనా, మడక రవి, ఉదర బాబి , బాధరాల నరేష్ , కాసగాని రామారావు, పడవల ప్రసాద్, దుద్దే కిశోర్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తణుకు నియోజకవర్గంలో వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



తణుకు, ఏప్రిల్ 14, ( ప్రభాత వార్త) : పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వయంకృషితో ఉన్నత చదువులు చదివి భారతదేశ ప్రజాస్వామ్యానికి దిశ, దశ నిర్దేశించే స్థాయికి ఎదిగిన మహనీయుడని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం తణుకు నియోజకవర్గంలో వాడవాడలా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలనే లక్ష్యంతో ఆలోచన చేశారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించడమే కాకుండా దేశ ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలు, కులాలు, మతాల వారికి వారి వారి హక్కులు కల్పిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మేధావిగా అనేక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒక కులానికి లేదా మతానికి చెందిన వ్యక్తి అంబేద్కర్ కాదని దేశంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నింపే శక్తిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిండిచారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధిని అమలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అంబేద్కర్విదేశీ విద్య నిధి పేరును పున ప్రారంభించడంతో పాటు అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

## టీడీపీ ఆధ్వర్యంలో అంబేత్కర్ జయంతి.



అత్తిలి - ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల తెలుగు దేశం పార్టీబి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిఆర్ అంబేత్కర్ జయంతి ని ఘనం గా నిర్వహించారు. కాలువ గట్టున ఉన్న అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేత్కర్ సేవలను మాజీ ఎంపిపి మక్కా సూర్యారావు కొనియాడారు. మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్సులు ఆనాల ఆదినారాయణరావు , ఆల్తి సత్యనారాయణ , మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ , దాసరి నాగరాజు , రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు.



అత్తిలి - ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ): అత్తిలి అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలు , అంబేత్కర్ జయంతిని అగ్నిమాపక అధికారి. కొవ్వా సు గంగరాజు ప్రారంభించారు. అత్తిలి పంచాయతీ సర్పంచ్ గంటా విజేత నాగరాజు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను , ముందు జాగ్రత్త చర్యలను తెలియజేసారు. అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించారు. వారోత్సవ కరపత్రాన్ని సర్పంచి గంటా విజేత ఆవిష్కరించారు.

అగ్నిమాపక సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముక్కంపాడు గ్రామం లో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు

చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ ముక్కంపాడు గ్రామం లో అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆయన పోరాటాలను మరో సారి గుర్తు చేసిన దళిత నాయకులు, పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు.

## అంబేత్కర్ జయంతి .



అత్తిలి - ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ):భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తణుకు నియోజకవర్గం లోని అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో మహనీయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేత్కర్ సేవలను కొనియాడారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనెల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , నీటి పంపిణి కమిటీ అధ్యక్షుడు నల్లూరి సురేష్, ,గ్రామా సర్పంచ్ గంటా విజేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి.




పోడూరు, ఏప్రిల్ 14,ప్రభాత వార్త: అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణరాజు, మాలమహానాడు మండల గౌరవ అధ్యక్షులు బుడితి భీమారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండల కార్యాలయం ప్రాంగణలో సోమవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అయన అడుగుజాడలలో నడచి ఆశయ సాధనకై కృషి చేయాలన్నారు. ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి దేశ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందా న్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారిజీవితాలనుంచి స్ఫూర్తి పొందాలన్నారు. దేశంలోని ప్రతీపౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటేఅది అంబేద్కర్ రచించినరాజ్యాంగ ఫలమేనన్నారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నేతలు కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, మోడీ మోజేష్, మాలమహానాడు నాయకులు గొట్టుముక్కల ఏసురత్నం, తరపట్ల మోహనరావు, సరెళ్ల వెంకటేశ్వరావు, మాంద్రు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేత్కర్ జయంతి .

అత్తిలి - ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ):భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తణుకు నియోజకవర్గం లోని అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో మహనీయులు అంబేద్కర్ విగ్రహానికితణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధ కృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేత్కర్ సేవలను కొనియాడారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనెల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , నీటి పంపిణి కమిటీ అధ్యక్షుడు నల్లూరి సురేష్, ,గ్రామా సర్పంచ్ గంటా విజేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచిలి లో అంబేత్కర్ జయంతి .



అత్తిలి - ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ):భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా అత్తిలి మండలం మంచిలి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు శిరగాని నాగేశ్వర రావు (నాగు ) పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భారత దేశానికి భారత రాజ్యాంగాన్ని వ్రాయటంలో విశిష్ట పాత్రను పోషించడమే కాకుండా ఆయన జీవితం స్వార్ధం లేకుండా సేవ చేశారని తెలిపారు. ఈ సందర్భం గా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అత్తిలి గ్రామ సభ

అత్తిలి - ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ):గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గంటా విజేతనాగరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో జరుగబోవు అభివృద్ధి పనులపై వివిధ శాఖల పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ రావు, పార్టీ టౌన్ అధ్యక్షుడు పూతినీడి శ్రీను , నీటి పంపిణీ కమిటీ చైర్మన్ నల్లూరి సురేష్ వార్డు మెంబర్లు, గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముడిచెర్లలో పైప్ లైన్ లీకేజ్



లింగపాలెం ఏప్రిల్ 14 ప్రభాతవార్త.... ముడిచెర్ల పంచాయతీలోని పంచాయతీ కార్యాలయం వద్ద త్రాగునీటి పైప్ లైన్ లీకేజీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గత ఐదు నెలల నుంచి నీరు వచ్చినప్పుడు మురికి మడుగుల తయారవుతుందని, ఆ నీరు వచ్చినప్పుడు మురికి నీరు పైప్ లైన్ లోకి వెళ్లి అంటు వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రతికిన సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజీలు చేయించాలని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



పోడూరు, ఏప్రిల్-14, ప్రభాతవార్త: దళితుల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు వెంకట్రామపురం సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాపాక ప్రభాకర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి తానేటి చిన్న బుల్లయ్య, మండల టిడిపి ఎస్సీ సెల్ దిగుమర్తి సతీష్, తానేటి వీరబాబు, గెద్దాడరాజు తదితరులు పాల్గొన్నారు.

సోమరాజు చెరువులో:-

పెనుగొండ మండలం సోమరాజు చెరువు గ్రామ పంచాయితీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపనబోయిన రూపాతి హరిబాబు డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూపవతి హరిబాబు మాట్లాడుతూ ప్రజలలో కులం, జాతి లేదా రంగుల ఆధారంగా విభేదాలను మరచిపోయి సామాజిక సోదరభావానికి అత్యున్నతస్థానం ఇచ్చినప్పుడే జాతీయవాదం సమర్థించబడుతుందని, అలాగే పురుషుడికి విద్య నేర్పిస్తే, మీరు ఒక వ్యక్తికి విద్య నేర్పుతారు%ొ%ఒక స్త్రీకి విద్య నేర్పితే, మీరు ఒక కుటుంబానికి విద్య నేర్పుతారు అని అంబేద్కర్ అన్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలోవార్డ్ నెంబర్స్ దంపనబోయిన మోహన్ కృష్ణ పాల గీతాంజలి నాయకులు దంపనబోయిన త్రిమూర్తులు వెంకటేశ్వరరావు, సుదర్శన్ రావు, తంగెళ్ల నాగరాజు పెద్దలు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి మందిరంలో జరిగే 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఆవిష్కరించారు.

# ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్ 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈయాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఆలోచన ఎలా వచ్చింది? కళ్యాణ్ రామ్‌ని ఎలా అప్రోచ్ అయ్యారు?** కళ్యాణ్ రామ్‌తో సినిమా చేయాలని ప్రొడ్యూసర్స్ అనుకున్నారు. అప్పటికే కళ్యాణ్ రామ్ డెవిల్ అమిగోస్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసి ఉన్నారు. ముందుగా మాస్ సినిమా చేద్దామని ఫిక్స్ అయ్యాము. మాస్ జోనర్‌లో హీరో క్యారెక్టర్‌ని తయారు చేశాను. తర్వాత ఒక పవర్‌ఫుల్ మదర్ క్యారెక్టర్‌ని అనుకున్నాను. ఈ మదర్ వైజయంతి లాంటి పవర్‌ఫుల్ క్యారెక్టర్ అయితే బాగుంటుందని అనుకున్నాం. ముందు హీరోకి చెప్పాం. ఆయన చేద్దాం అన్నారు కానీ విజయశాంతి ఒప్పుకుంటేనే చేద్దాం అని క్లియర్‌గా చెప్పారు. విజయశాంతికి కథ చెప్పాం. **ఇందులో మెయిన్ కాన్ ఫ్లిక్ట్ ఏమిటి?**




హీరో క్యారెక్టర్ అండ్ మదర్ క్యారెక్టర్ ఎవరి ఐడియాలజీలో వాళ్ళు కరెక్ట్ గా ఉంటారు. అక్కడి నుంచే కాన్ ఫ్లిక్ట్ క్రియేట్ అవుతుంది. ఈ రెండు పవర్ ఫుల్ క్యారెక్టర్స్. **మీరు రాజా చెయ్యి వేస్తే సినిమా చేశారు ఆ తర్వాత ఇంత గ్యాప్ రావడానికి కారణం?** కథలు ఓకే అయ్యాయి. ఒక పెద్ద హీరో సినిమాకి అడ్వాన్స్‌లు ఇచ్చి కూడా తర్వాత కొన్ని కారణాల వల్ల ఆగాం. అలాగే యువీ క్రియేషన్ లో ఒక కథ కోసం మూడేళ్ళ పాటు కూర్చున్నాం. అది నెక్స్ట్ చేయబోతున్నాం. **సినిమా బిజినెస్ ఎలా ఉంది?** చాలా బాగుంది. ప్రొడ్యూసర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమాకి చాలా మంచి బజ్ ఉంది. **ఎన్టీఆర్ కళ్యాణ్ అన్న కాలర్ఎగరేస్తాడు అని చెప్పారు ఆ నమ్మకం ఎలా వచ్చింది?** ఎన్టీఆర్ సినిమా చూశారు. చూసిన తర్వాత వచ్చిన కాన్ఫిడెన్స్ అది. **సాయి మంజ్రేకర్ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** ఎమోషనల్ యాక్షన్ ఫిలిం ఇది. అలాంటి సీరియస్ ఫిలింలో కాస్త కూల్ బ్రీజ్ ఉండే క్యారెక్టర్ తనది. తన కరెక్ట్‌కి ఒక ఇంపార్టెన్స్ ఉంది. **ఎన్ని ఫైట్స్ ఉన్నాయి? ఎలా డిజైన్ చేశారు?** విజయశాంతి ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ పృథ్వి మాస్టర్ చేశారు. రామకృష్ణ మాస్టారు ఇంటర్వెల్, క్లైమాక్స్ రెండు ఫైట్లు చేశారు.

# 'పాంచ్ మినార్' టీజర్ లాంచ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పాంచ్ మినార్. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్పి బ్యానర్‌పై మాధవి, ఎంఎస్ఎం రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ ఏం బతుకురా నాది సాంగ్ వైరల్ అయ్యింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి టీజర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు.



టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పాంచ్ మినార్ టైటిల్ చాలా బాగుంది. గోవిందరాజు చాలా పాషన్ ఉన్న వ్యక్తి. ఎలాగైనా సాధించాలి నిలబడాలనే కసి పట్టుదలతో ఈ సినిమాని తీశారు. కెమెరా వర్క్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాని చాలా రిచ్‌గా తీశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. డెఫినెట్‌గా ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందని నమ్మకం ఉంది. ఈ సినిమాతో రాజ్ తరుణ్‌కి కూడా బెస్ట్ స్టార్ట్ అవుతుందని నమ్ముతున్నాను. టీజర్ చూడగానే సినిమా హిట్ అవుతుందని నమ్మకం కలిగింది. మంచి సినిమా. డెఫినెట్‌గా ఎంకరేజ్ చేయాలని ఈ వేడుకకు రావడం జరిగింది. ప్రోడక్ట్ చాలా ప్రామిసింగ్‌గా క్వాలిటీగా ఉంది. చిన్న బడ్జెట్‌లో క్వాలిటీ ప్రోడక్ట్ తీయడం అంత ఈజీ కాదు. చాలా కష్టపడాలి. అలాంటి కష్టం ఈ సినిమాకి పడ్డారు. ఇలాంటి మంచి సినిమాలు ఎంకరేజ్ చేయండి. గోవిందరాజు అండ్ టీంని బ్లెస్ చేయండి. అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. నిర్మాత ఎస్ కే ఎన్ మాట్లాడుతూ, ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధించి అందరికీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న రామ్‌కి అభినందనలు. శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్ ఇందులో మంచి పాట రాశారు. హీరోయిన్ రాశి సింగ్ తెలుగు నేర్చుకొని చాలా చక్కగా మాట్లడుతున్నారు. ఆమె మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ఈ ఈవెంట్ చూస్తుంటే చాలా పాజిటివ్‌గా ఉంది. రాజ్ తరుణ్ టైమింగ్ చాలా బాగుంటుంది. ఈ సినిమాతో స్పాంటేనియస్ స్టార్ రాజ్ తరుణ్ అనే టైటిల్ ఇవ్వాలని నిర్మాతల్ని కోరుతున్నాను. తనది నేచురల్ టైమింగ్. తనకి ఇక్కడి నుంచి అన్ని మంచి శుభాలే జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ, ఈ టీజర్ నాకు చాలా నచ్చింది. రాజ్ తరుణ్ నేను చాలా మంచి ఫ్రెండ్స్. శేఖర్ చంద్ర చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా దర్శకులకు నిర్మాతలకి నటీనటులందరికీ ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ అన్నారు. డార్లింగ్ డార్లింగ్ స్వామి మాట్లాడుతూ, గోవిందరాజు డబ్బులు దగ్గర చాలా స్ట్రిక్ట్. ఈ సినిమాకి అంత డబ్బు పెట్టి తీశారు అంటే డెఫినెట్‌గా సినిమా మంచి లాభాలు చేస్తుందని అర్థం. మా ఎస్ కే ఎన్ విషయం లేనిదే ఏ ఫంక్షన్‌కి రారు. ఆయన ఈ కథ విని వెంటనే రావాలని ఇక్కడికి రావడం జరిగింది. టీజర్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తే డెఫినెట్‌గా సినిమాకు రావాలనిపిస్తుంది. ఈ సినిమా అందరికీ మంచి పేరు తెస్తుంది అన్నారు.

# 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' నుంచి లిరికల్ సాంగ్

రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నసినిమా "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్". ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ అర్జున్ దాస్యన్ నిర్మిస్తున్నారు. "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ మూవీ నుంచి ఏదో ఏదో.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఏదో ఏదో.. రిలికల్ సాంగ్‌కు పూర్ణాచారి క్యాచీ లిరిక్స్ అందించగా, సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశారు. కార్తీక్, హారిణి మంచి ఫీల్‌తో పాడారు. ఏదో ఏదో.. సాంగ్ ఎలా ఉందో చూస్తే...ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసెనే, నిన్నా మొన్నా లేదే అరే ఏంటిలా, ఉన్నట్టుండి



ముంచేశావిలా, మనసే ముసుగులు తీసే, అడుగులు వేసే బయటకు నీతోనే, కలిసే నిమిషం వణికే, పెదవులు పలికే తకధిమి తందానే.. అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. నటీనటులు రాహుల్ విజయ్, నేహా పాండే, అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ, తదితరులు.

# 'దండోరా' సెకండ్ షెడ్యూల్

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం దండోరా. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా



సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. శివాజీతో పాటు నవదీప్, నందు, బిందు మాధవి, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు. ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, సృజన అడుసుమిల్లి ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ పేరజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియ జేశారు.

# ఎంజాయ్‌మెంట్ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'


వెరీ సక్సెస్ ఫుల్ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ సంభవం గుడ్ బ్యాడ్ అగ్లీ. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పించారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ సంభవం సక్సెస్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సంభవం సెలబ్రేషన్స్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ సంభవం సెలబ్రేషన్స్‌లో నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఒకమంచి ఎక్స్‌పీరియన్స్. తెలుగులో చాలా బ్లాక్ బస్టర్ తీసాము. ఈ సినిమాని రోహిణి థియేటర్స్‌లో చూసాము. థియేటర్ ప్యాక్డ్‌గా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఉత్సాహంతో కేరింతలు కొడుతున్నారు. ఆ విజువల్‌ని మర్చిపోలేను. సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్. ఇదంతా మా హీరో అజిత్ వలన. డైరెక్టర్ అధిక్ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. అజిత్ చాలా సింపుల్ పర్సన్. ఆయన మనసుతో మాట్లాడే మనిషి. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అధిక్ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్. ఈ సినిమాని 95 రోజుల్లో పూర్తి చేశాడు. ఇంత గ్రాండ్ స్కేల్ ఉన్న సినిమాని 95 డేస్‌లో కంప్లీట్ చేయడం మామూలు విషయం కాదు. అధిక్ లాంటి డైరెక్టర్స్ ఇండస్ట్రీకి కావాలి. జివి, ప్రియా, కార్తీక్ అందరికీ థాంక్యు. సునీల్‌తో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. ఈ సినిమా రెండు గంటల రోలర్ కోస్టర్ రైడ్. ఎక్కడ ఆగదు. పరిగెడుతూనే ఉంటుంది. తమిళనాడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, ఓవర్సీస్ అన్నిచోట్ల సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇది ఇక్కడితో ఆగదు. చాలా పెద్ద విజయం సాధించబోతుంది. అజిత్‌కి టీమ్ అందరికీ మరోసారి థాంక్యూ అన్నారు. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి మ్యూజిక్ స్ట్రాంగ్ పిల్లర్. జీవి ప్రకాష్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రియా క్యారెక్టర్ ఆడియన్స్‌ని అలరించింది. కార్తికేయ క్యారెక్టర్ కూడా ఈ సినిమాకి చాలా క్రూషియల్. సునీల్ ఇందులో క్యారెక్టర్ చేయడం నాకు చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. అజిత్ కూడా ఆ క్యారెక్టర్‌ని సునీల్ చేస్తేనే బాగుంటుందని అన్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. డిఓపి అభినందన్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. వాళ్లు తమిళ్లో చేసిన ఫస్ట్ సినిమా ఇది. నాకు చాలా సపోర్ట్ చేశారు. నవీన్ గారు లాంటి హంబుల్ స్వీట్ ప్రొడ్యూసర్‌ని నేను చూడలేదు. చాలా గొప్పగా చూసుకున్నారు. ఈ సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం నవీన్ గారు. మైత్రి మూవీ మేకర్స్ తమిళనాడులో హిస్టరీ క్రియేట్ చేశారు.






# బంగారు బాబు కుమారుడి వివాహం

ఫార్మా రంగానికి చెందిన ఇద్దరు పారిశ్రామిక దిగ్గజాలు వియ్యమందితే ఆ వివాహ మహోత్సవం ఎంత ఘనంగా, ఎంత వైభవోపేతంగా జరుగుతుందో చెప్పటానికి వేదికగా నిలిచింది హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్. వివాహ వేడుకకు సినీ, రాజకీయ, ఫార్మా రంగాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు తరలి రావటం వియ్యమందిన ఆ ఇద్దరు ప్రముఖుల పలుకుబడి, ప్రాభవాలకు నిదర్శనంగా నిలుస్తుంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్షియర్ ఆర్. సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈవీ రెడ్డి రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి వివాహ మహోత్సవం ప్రపంచ ఫార్మారంగంలో గొప్ప వ్యక్తిగా, శక్తిగా ఎదిగి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం బాలాజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సీతారామిరెడ్డి రామసీత దంపతుల కుమార్తె శిరీషతో వైభవోపేతంగా జరిగింది.



కాగా బంగారు బాబుకు సినిమా రంగంతో ఉన్న విశేష అనుబంధం నేపథ్యంలో ఈ వివాహ వేడుకకు ఎందరెందరో సినీ ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేశారు. ప్రముఖ నటీనటులు డాక్టర్ మురళీ మోహన్, నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, లేడీ సూపర్ స్టార్ విజయశాంతి, సహజనటి జయసుధ, ప్రముఖ నటులు, నిర్మాత, దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి, సాయికుమార్, రఘుబాబు, దాసరి అరుణ కుమార్, తదితరులతోపాటు అగ్రశ్రేణి నిర్మాతలు అల్లు అరవింద్, దిల్‌రాజు, కే.ఎస్.రామారావు, సి.కళ్యాణ్, సునీల్ నారంగ్, జెమినీ కిరణ్, మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు రవి, యెర్నేని నవీన్, లగడపాటి శ్రీధర్, డాక్టర్ వెంకటేశ్వరరావు, కే.ఎల్. కుమార్ చౌదరి, కే. అచ్చిరెడ్డి, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వ ప్రసాద్.

# అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ 'ఓదెల 2'


తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా మూవీ క్రియేటర్ సంపత్ నంది విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఓదెల 2 ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?** పార్ట్ వన్ చేసినప్పుడు సీక్వెల్ చేయాలనే ఆలోచన లేదు. ఏదైనా అవకాశం ఉంటే చేయొచ్చు కదా అని చివర్లో ఒక లీడ్ ఇచ్చాం. పార్ట్ వన్ తెలుగులో చాలా పెద్ద సక్సెస్ అయింది. ఆహా వారు తమిళ్ రేట్స్ కూడా కొనుక్కున్నారు. దీన్ని హిందీలో రీమేక్ చేయాలనే ప్రతిపాదన వచ్చింది. డైరెక్టర్ అశోక్ ఈ సినిమాకి సీక్వెల్ ఎందుకు రాయకూడదు అని అడిగారు. ఒకసారి భీమ్స్‌తో మ్యూజిక్ సిట్టింగ్స్‌కి వెళ్లాను. అప్పుడు ఆ మ్యూజిక్ సిటింగ్స్ అవ్వలేదు కానీ ఈ సీక్వెల్ ఆలోచన అక్కడే క్రియేట్ అయింది. **తమన్నా నాగసాధు లుక్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేశారు?** మొదట మూడు లుక్స్ ట్రై చేసాం. తమన్నా చాలా ఫెయిర్‌గా ఉంటారు. నాగ సాధులు ఎండల్లో వుంటారు. ఆ స్కిన్ టోన్ వేరుగా ఉంటుంది. ఎన్ని మేకప్‌లు ట్రై చేసిన ఫేక్‌గా అనిపించేది. నాగ సాధువుల్లో ఫారినర్స్ కూడా ఉన్నారు. తమన్నా ఎండల్లో వుంటే పింకిష్‌గా మారతారు. అసలు మేకప్ లేకుండానే చేద్దామని అనుకున్నాం. **ఈ సినిమా గ్రాఫిక్స్ విషయంలో హ్యాపీగా ఉన్నారా?** వెరీ హ్యాపీ. ఇండియన్ సూపర్ స్టార్ సినిమాల్లో ఉండే క్వాలిటీ గ్రాఫిక్స్ ఈ సినిమాలో ఉన్నాయి. దాదాపు 150 మంది విఎఫ్ఎక్స్ నిపుణులు గత ఆరు నెలలుగా ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నారు. **అజినీస్ లోక్ నాథ్ మ్యూజిక్ గురించి?** ఈ కథ అనుకున్న వెంటనే ఫైనల్ చేసిన ఫస్ట్ టెక్నీషియన్ అజినిష్. దానికి కారణం కాంతార. ఈ సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోరు ఎక్స్ట్రార్డినరీగా ఉంటుంది. ఈ సినిమాకి బిగ్గెస్ట్ బ్లెస్సింగ్ అజినీస్ మ్యూజిక్.




# 'మాస్ జాతర' సాంగ్ సూపర్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం మాస్ జాతర. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా ఖితు మేరా లవర్‌ఖిను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన తు మేరా లవర్ గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తు మేరా లవర్ గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం ఇడియట్‌లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ "చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే" పాటకు ట్రిబ్యూట్‌గా మలిచిన తు మేరా లవర్ అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా మాస్ జాతరను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్‌తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విధంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మాస్ జాతర రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తారాగణం: సాంకేతిక బృందం: చిత్రం: మాస్ జాతర తారాగణం: మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల, దర్శకత్వం: భాను బోగవరపు నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్ సిసిరోలియో కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, మాటలు: నందు సవిరిగాన, కళా దర్శకత్వం: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఫణి కె. వర్మ.



# మొటిమల్ల సమస్యలకు గ్రీన్ టీ

ఎంత అందమైన ముఖమైనా మొటిమలతో ఆ అందం మారిపోతుంది. బుగ్గలపై, చుబుకంపై వచ్చే మొటిమలు చాలా చిరాకుగా అనిపిస్తాయి. అయితే కొన్ని ప్రక్రియలతో వాటిని తొలగించుకోవచ్చు. చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉం టుందం



టున్నారు నిపుణులు. దీనికి ఉదా హరణే మొటి మల సమస్య. ఎం త అం దమైన ముఖా నికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అం దుకే వీటిని తగ్గిం చేందుకు ఇమె గా ఫ్యాటీ ఆమ్లాలు. ము ఖంపై మొటి మలు రావడానికి కారణమయ్యే సి బమ్ ఉత్పత్తిని అరికట్టే సామర్థం ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాల్లో ఉంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికే కాదు, మొటిమలను తగ్గించడంలోనూ ఈ ఆమ్లాలు సమర్థంగా పని

చేస్తాయి. చేపలు, ఆకుకూరలు, వాల్‌నట్స్, బీన్స్, గుడ్లు, అవిసె గింజల్లో ఇవి పుష్కలంగా లభిస్తాయి. అందుకే వీటిని మధ్యాహ్నం లేదా రాత్రిపూట ఆహారంలో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

గ్రీన్ టీతో చర్మానికి ఎంతో మేలు కలుగుతుందని చాలాసార్లు వినే ఉంటాం. చర్మ కాంతిని మెరుపరచడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. అయితే కేవలం సౌందర్యానికే కాదు, చర్మ ఆరోగ్యానికి కూడా గ్రీన్ టీ చక్కటి మందు లాంటిది. మొటిమల సమస్య ఎక్కువగా బాధిస్తున్నవారు రోజూ రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పోయి, మొటిమల సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. దీనికి యాక్సిడెంట్ లక్షణాలే కారణం. టొమాటో తో..ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మ సమస్యలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. వీటిని వంటల్లో ఎక్కువగా వాడడం వల్ల మొటిమల సమస్య నుంచి సులభంగా గట్టెక్కవచ్చు. టొమాటోలను సూప్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితాన్ని పొందవచ్చు. సరిపడినన్ని నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలుసు, కానీ ఈ సులభమైన చిట్కాను పాటించే వారు మాత్రం తక్కువే అని చెబు తున్నారు నిపుణులు. అయితే చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవాలంటే అన్నిటికంటే కీలకమైంది నీరే అందుకే మొటిమల సమస్య దరిచేరకుండా ఉండేందుకు, వచ్చిన సమస్యను తగ్గించుకోవడానికి రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగాలనేది నిపుణుల సలహా. వీటితో పాటు రోజూ ఒక గ్లాసు కొబ్బరినీళ్లు లేదా తాజా కూరగాయల రసం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. •

# అక్షయ తృతీయ

హిందూ సాంప్రదాయంలో సంవత్సరంలోని 12 నెలల్లో అమావాస్య నుంచి పౌర్ణమి వరకు గల తిథులు విశిష్ట దినాలుగా సంతరించుకున్నాయి. అమావాస్య దీపావళికి, పాడ్యమి పోలి పాడ్యమిగా తృతీయ లేక తదియ అక్షయ తదియగా, చవితి గణేశ చవితిగా, పంచమి నాగుల పంచమిగా, షష్ఠి సుబ్రహ్మణ్య షష్ఠిగా, సప్తమి రథ సప్తమిగా, అష్టమి శ్రీకృష్ణాష్టమిగా, నవమి మహార్ణవమిగా, దశమి విజయదశమిగా, ఏకాదశి వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశిగా, త్రయోదశి శని త్రయోదశిగా, చతుర్దశి నరక చతుర్దశిగా, పౌర్ణమి కార్తీక పౌర్ణమిగా విశేషతను సంతరించుకున్నాయి. అన్ని జన్మలలోకి ఉత్తమమైనది మానవ జన్మ. దీనిని సద్వినియోగం చేసుకుని అనంతమైన పుణ్యఫలాలు అందుకోవాలని అందరూ ఆకాంక్షిస్తారు. అక్షయ అంటే తరిగిపోనటువంటిది. నేడు చేసే పుణ్యకార్యాల ఫలం అక్షయం చేస్తూ తరిగిపోకుండా చేయమని చేసే వ్రతమే అక్షయ తృతీయ వ్రతం. ఈ రోజు చేసే దేవతా ప్రీతి కర్మలు, జపదాన, హోమాలు క్షయం కానంత మంచి ఫలితాన్నిస్తాయి. ఈ రోజు చేసే దానాలు అనుష్టాపరులకు, యోగ్యులకు చేసినట్లయితే శ్రీమహావిష్ణువు సంతృప్తి చెందుతాడని శాస్త్ర వచనం. మనలో జీవుడు మరొక శరీరంలో ప్రవేశించిన తరువాత కూడా అన్న సంకల్ప సహిత సముద్ర స్నానం విశేష ఫలితాన్నిస్తుంది. నక్త వ్రతం, ఏక భుక్తం విశేషం. ఈ రోజు పరశురామ జయంతిగా కూడా కొలుస్తారు. క్లిష్ట సమస్యలకు పరిష్కారం కావాలనుకునేవారు ఈ రోజు నుంచి మండల కాలం పారాయణ చేసినట్లయితే అద్భుత ఫలితాలు కలుగుతాయి. రోజంతా ఉపవసించి రాత్రి సమయంలో స్త్రీలు లక్ష్మీదేవిని పూజించి కనకధారా స్తోత్రం, శ్రీసూక్తం, అష్టలక్ష్మీ స్తోత్రం మొదలైనవి పారాయణ చేసినట్లయితే సౌభాగ్యవంతులై, కుటుంబాలు సుఖసంతోషాలతో వర్థిల్లుతాయి. ఈ రోజున నారికేళం, తేనె, చెరకు రసం, గోక్షీరం మొదలైన వాటితో అభిషేకం చేసి వాటిని గృహమంతా చిలకరించినట్లయితే క్షేమంగా జీవించగలుగుతారు. జాతక చక్రంలో పితృదోషం ఉంటే, దాని నివారణకు పరమ పవిత్రమైన పుణ్యదినం అక్షయ తృతీయ. మన కంటికి కనిపించే గ్రహాలు సూర్యుడు, చంద్రుడు. సకల పితృదేవతలను మనం సూర్యభగవానునిలో దర్శించవచ్చు. అక్షయ తృతీయ శుభకాలంలో పితృదేవతలను మనం సూర్యభగవానునిలో దర్శించవచ్చు. అక్షయ తృతీయ శుభకాలములో పితృదేవతలను తలచుకుంటూ అన్నం, నెయ్యి, పప్పు కలిపిన చిన్న ముద్దలను ఎండుకొబ్బరిలో నిక్షిప్తం చేసి ఆహుతి చేసినట్లయితే వంశ పారంపర్యంగా శుభఫలితాలు పొందవచ్చునని జ్యోతిష పండితులు చెబుతారు. అక్షల తృతీయ నాడు మహావిష్ణువుకు చందనం సమ ర్పిస్తే విశ్వమంతా చల్లగా సుభిక్షంగా ఉంటుంది. దేవా లయాలలో ధవళ వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. ధవళ వస్త్రాలతో విగ్రహాలంకారులు చేస్తారు. ఈ రోజు చేసే ఏ దానానికైనా అక్షయ ఫలితం ఉంటుంది. మనం చేసే దాన ఫలితం మన తరువాత తరాలు కూడా అనుభవించవచ్చు అనే నమ్మకం.

- డాక్టర్ దేవులపల్లి పద్మజ

# నీటిలో పెరిగే మొక్కలు



కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఇంటి అందాన్ని పెంచాలన్నా... మొక్కల్ని మించినవి ఏముంటాయి? అయితే, వీటిలో కొన్నింటిని మట్టిలోనే కాదు... నీళ్లలోనూ పెంచొచ్చు. స్పైడర్ ప్లాంట్ కోలియస్, లక్కీ బాంబూ, ఫిలోడెండ్రాన్, గోల్డెన్ పాథోష్, రబ్బర్ ప్లాంట్, కెలాడియం, ఇంగ్లీషు బలీతోపాటు బెగోనియా, హైసింగ్, మొరానియం వంటి పూల మొక్కల్ని నీళ్లలోనూ పెంచొచ్చు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. నీటిలో మొక్కల్ని పెంచేటప్పుడు ముందుగా... ఏ మొక్క లక్షణం ఏంటో తెలుసుకోవాలి. కొన్ని ప్రత్యక్ష కాంతిని ఇష్టపడితే... మరికొన్ని చీకట్లో ఉన్నా చక్కగా. పెరుగుతాయి. నికి అనుగుణంగా ఏ వాటర్ ప్లాంట్లను పెట్టొచ్చో నిర్ణయించుకోండి.వ ఇత్తడి స్టీలు వంటి లోహపు పాత్రలు కాకుండా.. పారదర్శకంగా ఉండే గాజువాటిని ఎంచుకోవాలి. మట్టిలో పెరిగే మొక్కలతో పోల్చితే ఇవి కొంచెం నెమ్మదిగా ఎదుగుతాయి. కానీ, ఎప్పుడూ పచ్చగా ఉంటాయి. పాత్రల్లోని నీళ్లు దుర్వాసన రాకుండా ఉండటానికి కాస్త బొగ్గు పొడిని చల్లండి. •

# ఒత్తిడితో అజీర్తి

భారతీయులకు పిండి పదార్థాల పట్ల మక్కువ ఎక్కువ. పప్పు దిను సులు, బియ్యం. మన ప్రధాన ఆహారం. కాబట్టే కడుపు ఉబ్బరం అత్యంత సాధారణమైన ఆరోగ్య సమస్యగా మారిపోయింది. అయితే ఈ సమస్యను పరిష్కరించుకునే మార్గాలు కూడా ఉన్నాయి. పప్పుదినులు, తృణధాన్యాల్లో పిండి పదార్థాలు ఎక్కువ వీటిని పేగులు శోషించుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో పేగులు బ్యాక్టీరియా ఉత్పత్తి అయి కడుపుబ్బరం, త్రేన్పులు వేధిస్తాయి. పేగుల్లోని మంచి, చెడు బ్యాక్టీరియాల్లో హెచ్చుతగ్గులు, సున్నితమైన జీర్ణాశయం, వేగంగా తినడం, ఆహారాన్ని సరిగా నమలకపోవడం, వల్ల పొట్టలో వాయువులు ఉత్పత్తవుతాయి. ఒత్తిడి అజీర్తిని పెంచుతుంది. కడుపులోని కండరాలు బిగుతూగా మారతాయి. వ్యాధి నిరోధకశక్తికి కూడా కుంటుపడుతుంది. పొట్టలో ఆమ్లం ఉత్పత్తి కూడా పెరుగుతుంది. దాంతో అవసరానికి మించి పిండి పదార్థాల మీద యావ పెరగడం, అవి జీర్ణం కాకపోవడం వల్ల కడుపులో వాయువులు ఉత్తత్తి మొదలవడం మొదలవుతుంది. ఇవన్నీ కడుపుబ్బరాని దారి తీస్తాయి. గోరువెచ్చని నీళ్లలో జీలకర్ర, వాము, సోంపు గింజలు నానబెట్టి తాగితే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. అలాగే దాల్చిన చెక్క తీసుకుంటే, ఇన్‌ఫ్లమేషన్, రక్తంలో చక్కెర, ట్రైగ్లిజరైడ్స్ తగ్గుతాయి. వాంతులను తగ్గించి, జీర్ణశక్తిని పెంచే గుణం దాల్చిన చెక్కకు ఉంటుంది. వెల్లుల్లి, తోటకూర విత్తనాలు, అరటిపండ్లు వంకాయలు ప్రిబయాటిక్స్‌కు కోవకు చెందుతాయి. గ్రీన్‌టీ, యాపిల్స్‌లో ఉండే పాలిఫినాల్స్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతాయి.



కాబట్టి ప్రొబయాటిక్స్, పాలిఫినాల్స్‌ను తీసుకుంటూ ఉండాలి. నెయ్యి, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాబట్టి జీర్ణశక్తిని పెంచుకోవడానికి, కల్తీలేని తాజా నెయ్యి పరిమితంగా తీసుకోవాలి. నూనెలో వేయించే పదార్థాలు పేగుల్లో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతాయి. జీర్ణశక్తిని కుంటుపరుస్తాయి. కడుపుబ్బరాన్ని పెంచుతాయి. కాబట్టి వీటికి దూరంగా వుండలి. గ్లూటెన్, డైరీ , ప్రాసెస్ట్ ఫుడ్స్‌ను తగ్గిస్తే, కడుపుబ్బరం అదుపులోకొస్తుంది. తరచూ యాంటీ బయాటిక్స్ వాడుతూ ఉండడం, సలాడ్స్ తింటూ ఉండడం వల్ల పెగుల్లోనని బాక్టీరియాలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. కాబట్టి వీటికి దూరంగా వుండాలి. •

# మష్రూమ్ మటర్ మసాలా

**కావలసినవి :** పుట్టగొడుగులు అర కిలో, గోధుమపిండి చారెడు, పచ్చిబఠాణీలు 2 కప్పులు, ఉల్లిపాయలు, టొమాటోలు, పచ్చిమిర్చి 4 చొప్పున, కొత్తిమీర తరుగు అరకప్పు, ధనియాల పొడి అల్లం వెల్లుల్లి పేస్టులు 2 చెంచాల చొప్పున, నూనె 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి తగిన కారం, పసుపు 1 స్పూను, పచ్చిమిర్చి ఉల్లి, **తయారీ** టొమాటో, పచ్చిమిర్చిలను ముక్కలుగా కోసుకోవాలి. మష్రూమ్ సాగానికి కోసి, గోధుపి పిండివేసి ముక్కలకు పట్టుకునేలా కలపాలి. వాటిని నీళ్లలో ముంచి మరో పాత్రలోకి తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నూనె కాగనిచ్చి జీలకర్ర, కూరగాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టులను వేయించాలి. కాస్త వేగిన తర్వాత.. పుట్టగొడుగులు, ధనియాల పొడి, బస్థిరీ కారం, పసుపు, ఉప్పు, గరంమసాలా, వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా ఉడికించుకున్నాడు. మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేస్తే సరి. ఘుమఘుమలాడే మష్రూమ్ మటర్ మసాలా రెడీ. •



### చెలి చిట్కాలు

సగం కోసిన నిమ్మకాయల్ని జిమ్లాక్ కవర్‌లోనో ఎయిర్‌టైట్ కంటైనర్, బీప్ వ్యాక్స్ పేపర్‌లో చుట్టి ఫ్రిజ్‌లో పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.

# అగ్నిమాపక దళ వారోత్సవాలు ప్రారంభం

## విపత్తు ఉపశమనం సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తం: డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తు ఉపశమనం సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తతో ఉంటుందని డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయం నందు అగ్నిమాపక సేవా వారోత్సవాల ప్రారంభ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా విధి నిర్వహణలో అమరుడైన బీహార్ కు చెందిన ఎస్.హెచ్. రవికాంత్ మండల్ కు అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అగ్నిమాపక సేవా వారోత్సవాలను డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. మురళీమోహన్ మాట్లాడుతూ అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన విషయమై సమాచారం అందిన క్షణాల్లోనే అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆస్తి నష్ట నివారణకు, ప్రాణ నష్ట నివారణకు మా శ్రాయశక్తులా కృషి చేస్తున్నామని, అలాగే అగ్నికీలలు సమీప ప్రాంతాలకు వ్యాపించకుండ సమర్థవంతంగా అడ్డుకుని పెద్దమొత్తంలో నష్టం జరగకుండ నివారించగలుగుతున్నామన్నారు. విపత్తు, ప్రమాదాల సమయంలో కాకుండ ప్రజల్లో అవగాహన పెంచేందుకు వారోత్సవాలను సద్వినియోగం చేసుకుంటామని, పాఠశాలలు, కాలేజీలు, అపార్ట్ మెంట్లు, వైద్యశాలలు ఇలా ప్రజల వద్దకు తీసుకువెళ్లి వెళ్లి వారికి అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామన్నారుఅగ్రిమాపక సేవా వారోత్సవాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తారని డి. మురళీమోహన్ తెలిపారు. 1944, ఏప్రిల్ 14న పోర్ట్ స్ట్రైకింగ్ అనే షిప్ బాంబే పోర్ట్ లో బ్లాస్ట్ అయిందని, దానిలో ఎంతో మంది సిబ్బంది, ప్రయాణికులు గాయపడ్డారని వివరించారు. ఆ సంఘటన దృష్టిలో పెట్టుకని 1956 నుండి దేశంలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయని, ప్రజలు కూడా వేసవిలో




అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం జరిగిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏడాది కాలంలో 892 రెస్క్యూ కాల్స్, 14223 అగ్నిమాపక కాల్స్ కు హాజరై 1055 మంది ప్రాణాలను రక్షించడం జరిగిందన్నారు. అలాగే అగ్ని ప్రమాదాల నుండి రూ. 935.26 కోట్ల ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. గతేడాది విజయవాడ పట్టణంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో మట్టి, బురదతో పేరుకుపోయిన 74వేల ఇళ్లు, 325 కిలోమీటర్ల రోడ్లను శుభ్రం చేయడం జరిగిందన్నారు. 55 మీటర్లు,90 మీటర్ల కన్నా ఎత్తులో ఉండే బిల్డింగ్ ల్లో జరిగే ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాలను కాపాడటానికి అవసరమైన మూడు ల్యాడర్ వాహనాలు సమకూర్చుకున్నామన్నారు. రాష్ట్రంలో మరో 111 అగ్నిమాపక వాహనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 253 కోట్లు విడుదల అయ్యాయన్నారు. ఆ నిధులతో సిబ్బందికి కావలసిన అధునాతనమైన పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నామన్నారు. ఈ ఏడాది ఆఖరునాటికి అధునాతన పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడాలో శాలరీ అకౌంట్ కలిగియున్న వారు ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కొల్పోతే రూ. కోటి నష్టపరిహారం అందిస్తున్నామని, విధి నిర్వహణ లో కాకుండ ఇతర కారణాలతో మృతిచెందిన వారికి రూ. 15లక్షలు అందిస్తున్నామని వివరించారు. అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని డి. మురళీమోహన్ తెలిపారు. రెండవ రోజు అనగా 15న ముఖ్యమైన ప్రజా ప్రదేశాలలో అనగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మాల్స్, మార్కెట్లు, సినిమా థియేటర్లు, మురికివాడల్లో ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 16న ఎల్ పి జీ భద్రత, నిర్లక్ష్యం, అగ్నిప్రమాదాలు, విద్యుత్ భద్రత మొదలైన వాటిని హైలెట్ చేయడానికి అన్ని నివాస అపార్ట్ మెంట్ లలో అగ్ని నిరోధక తనిఖీలు లేదా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 17న విద్యాసంస్థలు లో అగ్నినిరోధక ఉపన్యాసం, అగ్నిమాపక కసరత్తుల నిర్వహణ చేపట్టనున్నామన్నారు. ఈ నెల 18న పరిశ్రమలు, పెట్రోల్ పంపులు, ఎల్ పి జీ నిల్వ గోడౌన్లు, ఆయిల్ ఇన్ స్టాలేషన్ లలో అగ్నినివారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 19న ఆసుపత్రులలో అగ్ని భద్రతా తనిఖీలు, ప్రథమ చికిత్స అగ్నిమాపక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఇక ఈ నెల 20న సొసైటీలలో వర్క్ షాపులు, సెమినార్లు నిర్వ హిస్తామన్నారు అనంతరం అగ్నిమాపక శాఖ వాహ నాల ర్యాలీని డి. మురళీమోహన్ జెండా ఊపి ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఎస్ లు టి. ఉదయ్ కుమార్, జి. శ్రీనివాస్, ఆర్. జ్ఞానసుందరం, డిఎఫ్ ఓ ఏవీ శంకర్రావ్ తదితరులు ఉన్నారు.

# సీమలో రైలు మార్గం పనులు

## - మరికొన్ని పాక్షికంగా రద్దు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్,గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ రైల్వే భద్రత, సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైలు సర్వీసులను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు :- తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 57403పాసింజర్ రైలును ఈ నెల 16నుంచి మే 18వరకు రద్దు చేశారు. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57404పాసింజర్‌ను ఈ నెల 15నుంచి 19వరకు, తిరుపతి నుంచి కదిరి దేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను ఈ నెల 15నుంచి మే 16వరకు, కదిరి దేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్‌ను ఈ నెల 15నుంచి మే 17వరకు రద్దు చేశారు. బెంగళూరు-ధర్మవరం-బెంగళూరు మధ్య తిరిగే 06595/96 మెమోపాసింజర్ రైలు సర్వీసులను మే 5నుంచి 17వరకు,గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 77213పాసింజర్ మే 4నుంచి17వరకు, హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 77214పాసింజర్ మే 5 నుంచి 18వరకు,తిరుపతి నుంచి అమరావతి వెళ్లే నెంబర్ 12765ఎక్స్‌ప్రెస్ మే 6,10,13,17వ తేదీల్లో,అమరావతి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12766ఎక్స్‌ప్రెస్ మే 5,8,12,15వ తేదీల్లో రద్దు చేశారు. యశ్వంత్‌పూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571ఎక్స్‌ప్రెస్‌ను మే 12,13,15వ తేదీల్లో, బీదర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 16572ఎక్స్‌ప్రెస్ మే 12,13,14,16తేదీల్లో,యశ్వంత్‌పూర్ నుంచి లాతూర్ వెళ్లే నెంబర్ 16583ఎక్స్‌ప్రెస్‌ను మే 14,16,17వ తేదీల్లో,లాతూర్ నుంచి యశ్వంత్ పూర్ వెళ్లే నెంబర్ 16584ఎక్స్‌ప్రెస్‌ను మే 15న, షోలాపూర్ నుంచి హాసన్ వెళ్లే నెంబర్ 11311ఎక్స్‌ప్రెస్‌ను మే 11నుంచి 16వరకు,హాసన్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 11312ఎక్స్‌ప్రెస్ మే 12 నుంచి 17వరకు రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :- నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15నుంచి 16వరకు ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నర్సాపూర్-కదిరిల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ రైలు సర్వీసులను కదిరి-ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను మే 1 నుంచి 16వరకు, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను మే 2నుంచి 17వరకు మచిలీపట్నం-అనంతపురంల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ రైలును అనంతపురం,ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# వైఎస్ జగన్‌కు హాని తలపెట్టేలా కూటమి ప్రభుత్వం కుట్ర

## వైసిపి నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై టీడీపీ చేస్తున్న కుట్రలు మరోసారి బయటపడ్డాయని వైఎస్ ఆర్‌సిపి సీనియర్ నేత, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఒక పథకం ప్రకారం వైఎస్ జగన్‌కు హాని తలపెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్‌పై హత్యాయత్నంకు పాల్పడిన నిందితుడితో గత టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా భేటీ అవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి ఉనికిని లేకుండా చేయడానికే వెంకటేశ్వర్‌రావును ప్రయోగిస్తున్నారని మండి పడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్సీపీని టార్గెట్ చేస్తూ కూటమి ప్రభుత్వం విద్వేషపూరిత రాజకీయాలకు తెరలేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను అంతం చేయాలన్న కుట్రకు టీడీపీ పథక రచన చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. 2018 అక్టోబర్ 25న అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పై శ్రీనివాస్ అనే వ్యక్తి హత్యాయత్నంకు పాల్పడగా ఈ ఘటనను అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అవహేళన చేస్తూ మాట్లాడటమే కాకుండా..కేసును నీరుగార్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేశారన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాస్‌ను హత్యాయత్నం జరిగిన సమయంలో ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా వెళ్లి పరామర్శించడం చూస్తుంటే గతంలో మిస్ చేసుకున్న అవకాశాన్ని ఈసారి పక్కాగా అమలు చేయాలన్న కుట్ర కనిపిస్తోంది. ఏబీవీ ఆలోచనపై అనుమానాలు ఉన్నాయన్నారు. మా అనుమానాలకు బలం చేకూర్చేలా జగన్ పర్యటనల్లో కూటమి సర్కార్ భద్రతను తగ్గించేసింది. గుంటూరు, అనంతపురం పర్యటనల్లో మాజీ ముఖ్యమంత్రికి కనీస భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు.

# రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. రైల్వే డివిజనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,డిపిఓహెచ్ ఎల్ఎన్ ప్రసాద్,ఎస్ఆర్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్‌సి రాహుల్ మీనా,స్థానిక రైల్వే డీజిల్ షెడ్ అంబేద్కర్ పార్కులో జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,సీనియర్ డిఇఇ యల్లయ్య,డిఇఇ ఆర్ నాగేశ్వరరావు,డివిజనల్ సహాయ కార్యదర్శి జిఎస్ కిషోర్ కుమార్,ప్రభుతులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అసమానతలు వీడి మానవత్వం వర్థిల్లడమే అంబేద్కర్ వాదం అని అన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్,డీజిల్ షెడ్ బ్రాంచ్ కమిటీ సభ్యులు తిక్కస్వామి, వ ం ల్లి కా ర ్జు న , నా గే శ్వ ర నా య ం క్ , నారాయణ,సురేంద్రబాబు, ఆయా కార్మిక సంఘాల ప్రతినిధులు,సీనియర్ సబార్డినేట్లు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్లు, సిక్సర్లతో సెంచరీలు



క్రిస్ గేల్



బ్రెండన్ మెకల్లమ్


అభిషేక్ శర్మ


రిషబ్ పంత్



యశస్వి జైస్వాల్

## దుమ్ము రేపిన ప్లేయర్స్

## ఐపిఎల్‌లో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** చాలా మంది బ్యాట్స్‌మెన్ ఫోర్లు, సిక్సులు, సెంచరీలు చేయడం సర్వసాధారణం. కానీ, పలువురు బ్యాట్స్‌మేన్లు ట్రెండ్‌ను మార్చారు. తమ ఇన్నింగ్స్‌లో కేవలం ఫోర్లు సిక్సర్లు అనే కాదు. ఆ ఇన్నింగ్స్‌లో వాళ్లు కొట్టిన సిక్సులు, ఫోర్లు కలిపితే సెంచరీ మార్క్ దాటింది. ఈ విధంగా ఐపిఎల్ 2008 నుంచి ఇప్పటి వరకు కేవలం 8 మంది బ్యాట్స్‌మెన్ మాత్రమే ఈ ఘనతను సాధించగలిగారు. సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన రికార్డు క్రిస్ గేల్ పేరు మీద ఉంది. ఐపిఎల్ 2013లో ఆడిన 175 పరుగుల ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల ద్వారా 156 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో మొత్తం 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు అతడు 2012లో తన 128 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 106 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అలాగే 2015 లో 115 పరుగులు చేసిన తన ఇన్నింగ్స్‌లో కూడా బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను 7 ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. ఇక ఈ జాబితాలో బ్రెండన్ మెకల్లమ్ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 2008 ఐపిఎల్‌లో తన 158 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీలు అంటే సిక్సర్లు, ఫోర్ల ద్వారా 118 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున ఆడుతున్న మెకల్లమ్ ఆర్సీబీతో జరిగిన ఆ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఇక 2025లో పంజాబ్ కింగ్స్‌పై తుఫాను ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన వారిలో మూడవ స్థానంలో ఉన్నాడు. అతని 141 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 116 పరుగులు చేసి 14 ఫోర్లు, 10 సిక్సర్లు కొట్టాడు. కాగా 2016 ఐపిఎల్‌లో డివిలియర్స్ 129 పరుగుల ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 12 సిక్సర్లు బాదాడు. అలా బౌండరీలతో 112 పరుగులు సాధించాడు. 2015లో 133 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను 19 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. యశస్వి జైస్వాల్ బౌండరీలద్వారా 112 పరుగులుచేశాడు. 2023లో జైస్వాల్ 124 పరుగుల ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. 2008 ఐపిఎల్‌లో సనత్ జయసూర్య 114 పరుగులు చేసినప్పుడు, అతను బౌండరీల ద్వారా 102 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో సనత్ జయసూర్య 9 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. అలాగే ఐపిఎల్ 2018లో సన్ రైజర్స్‌పై రిషబ్ పంత్ 128 పరుగులు చేసినప్పుడు, ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 15 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. 2022లో డికాక్ తన 140 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 10 ఫోర్లు కొట్టాడు.



## ఐసిసి మహిళల వన్డేలో..
## కొనసాగుతున్న బంగ్లాదేశ్ జోరు
### ఐర్లాండ్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో బంగ్లాదేశ్ జట్టు జోరు కొనసాగుతోంది. లాహోర్‌లో జరిగిన పోరులో బంగ్లాదేశ్ జట్టు 2 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 235 పరుగులు భారీ స్కోరు చేసింది. లౌరా డెలానీ (75 బంతుల్లో 63, 6 ఫోర్లు) హాఫ్ సెంచరీ సాధించగా, ప్రెండర్‌గాస్ట్ (41), అమీ హంటర్ (33) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రాబియా ఖాన్ 3, ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ మహిళల జట్టు 48.4 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 240 పరుగులు చేసింది. ఒక దశలో బంగ్లాదేశ్ 94 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే రీతూ మోనీ (61 బంతుల్లో 67 పరుగులు నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్స్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సహకారంతో బంగ్లాదేశ్‌ను విజయతీరానికి చేర్పించిది. అంతకు ముందు కెప్టెన్ నిగార్ సుల్తానా (68 బంతుల్లో 51, 7 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో ప్రెండర్‌గాస్ట్, అర్లీనా కెల్లి చెరో 2 వికెట్లు తీశారు. కాగా ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 4 పాయింట్లతో పట్టిన అగ్రస్థానానికి చేరింది. తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 15న స్కాట్లాండ్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది.

## స్విమ్మింగ్‌లో 16 యేళ్ల
## వరల్డ్ రికార్డు బ్రేక్



**న్యూఢిల్లీ:**నపురుషుల స్విమ్మింగ్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో 16 ఏళ్లుగా ఎవరూ అధిగమించని ప్రపంచ రికార్డు తాజాగా బద్దలైంది. స్విమ్ ఓపెన్ స్టాక్ హోమ్ టోర్నమెంట్‌లో జర్మనీకి చెందిన లుకాస్ మార్టిన్ ఈ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం నెగ్గిన లుకాస్ మార్టిన్ 400 మీటర్లను 3 నిముషాల 39.96 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలో 2009 నుండి పాల్ బీడెర్మన్ (3 నిముషాల 40.07 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మార్టిన్ అధిగమించాడు.. 2009లో రోమ్‌లో జరిగిన ప్రపంచ ఛాపియన్‌షిప్‌లో సూపర్ సూట్స్ ధరించి బీడెర్మన్ ఈ రికార్డును నెలకొల్పాడు. ఇక 2010లో ప్రపంచ స్విమిఇ్మంగ్ సమాఖ్య సూపర్ సూట్స్‌ను నిషేధించింది.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..
## భారత్‌కు రజతం




**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారత్ జట్టుకు రజత పతకం లభించింది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో జరిగిన ఫైనల్లో భారత్‌కు చెందిన బొమ్మదేవర ధీరజ్, అతాను దాస్, తరుణ్ దీప్ రాయ్‌లతో కూడిన భారత్ జట్టు 1-5 సెట్‌ల తేడాతో లీ జాంగ్‌యువాన్, కావో వెన్‌చావో, వాంగ్ యాన్‌లతో కూడిన చైనా జట్టు చేతిలో ఓటమి చవి చూసింది. తొలి సెట్‌లో రెండు జట్లు 54-54తో సమంగా నిలిచి చెరో పాయింట్ దక్కించుకున్నాయి. రెండో సెట్‌ను చైనా 58-55తో నెగ్గి 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మూడో సెట్‌ను చైనా 55-54తో సొంతం చేసుకుని 5-1తో స్వర్ణ పతకాన్ని ఖరారు చేసుకుంది. ఆర్చరీ సీజన్ తొలి టోర్నీలో ఇప్పటి వరకూ భారత్‌కు మూడు పతకాలు లభించాయి.

## ఓపెన్ ఎటిపి ఛాలెంజర్‌లో..
## భారత్ డబుల్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** మెక్సికో సిటీ ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-125 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ డబుల్స్ మూడో ర్యాంకర్ శ్రీరామ్ బాలాజీ జోడీ పోరాటం ముగిసింది. మెక్సికో సిటీలో జరిగిన ఈ టోర్నీ డబుల్స్ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ శ్రీరామ్-మెక్సికో చెందిన మిగెల్ రేయ్ వరేలా ద్వయం 4-6, 5-7తో మెక్సికోకు చెందిన సాంటియాగో గొంజాలెజ్-అమెరికాకు చెందిన ఆస్టిన్ క్రాయిసెక్ జోడీ చేతిలో పరాజయం పాలైంది. 86 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బాలాజీ-వరేలా మూడు ఏస్‌లు సంధించి, ఎనిమిది డబుల్ ఫాల్ట్‌లు చేశారు.. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశారు. సెమీ ఫైనల్లో ఓడిన శ్రీరామ్-వరేలాలకు 3,470 డాలర్లు (2లక్షల 98 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## చైనాలో ఆపిల్ ఉత్పత్తి స్టార్ట్: టిమ్ కుక్

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయంగా తయారీ రంగాన్ని వృద్ధి చేయాలనే లక్ష్యంతో టారిఫ్ యుద్ధానికి తెరతీయగా.. పెద్ద కంపెనీలు మాత్రం అది సాధ్యం కాదంటున్నాయి. అపిల్ సీఈవో టిమ్ కుక్ ఈ విషయాన్నే వెల్లడిస్తున్న ఓ పాత వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన అపిల్ భవిష్యత్తులో కూడా అక్కడ ఉత్పత్తిని కొనసాగిస్తుందని వెల్లడించారు.
చైనా విషయంలో కొంత గందర గోళం ఉంది. దీనిపై కనీసం నా అభిప్రాయం చెబుతాను వినండి. చైనాలో కార్మికులు చౌకగా లభిస్తారు కాబట్టి అందరూ.. అక్కడ ఉత్పత్తి చేపడతారని భావిస్తుంటారు. మరి చైనాలో చాలాఏళ్ల క్రితమే తక్కువ వేతనాలను రద్దు చేశారు. కానీ, అక్కడ అత్యంత నైపుణ్యం ఉన్న కార్మికులు ఒకే ప్రదేశంలో లభించడం మాత్రం కంపెనీలకు ఓ అడ్వాంటేజ్. ఆపిల్ ఉత్పత్తికి అత్యాధునిక పరికరాలు, అత్యంత కచ్చితత్వం అవసరం. పరికరాల వినియోగంలో నిపుణులైన వారి విషయంలో చైనా



ముందుంది. ఇక అమెరికాలో టూలింగ్ నిపుణులు మొత్తాన్ని కలిపినా.. ఓ గది కూడా నిండరు. అదే చైనాలో వారిని కలిపితే కొన్ని ఫుట్‌బాల్ గ్రౌండ్లు నిండిపోతాయ్ఞ అని వెల్లడించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి సానుకూల స్పందనలు వస్తున్నాయి. ఐఫోన్ సహా ఇతర పరికరాల విషయంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి యాపిల్ చైనాలోని తయారీ రంగ నెట్‌వర్క్‌పై ఆధారపడుతోంది. అదే సమయంలో ఇతర మార్కెట్లపై ఆ సంస్థ దృష్టిపెట్టింది. ముఖ్యంగా భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మెరుగుపడటంతో ఆపిల్ ఇక్కడి ప్లాంట్లను కూడా బలోపేతం చేస్తోంది.

## ఎఫ్‌పిఐలు రూ.31,575 కోట్లు విత్‌డ్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌తో సహా చాలా దేశాలపై అమెరికా విధించిన భారీ సుంకాల కారణంగా విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారీ మొతనతంలో నిధులను ఉపసంహరించు కున్నారు. దేశ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతర్జాతీయంగా ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అస్థిరత, పెరుగుతున్న టారిఫ్ ఆందోళన కారణంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలహీనంగా ఉందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. డేటా ప్రకారం ఏప్రిల్ 1-11 తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీల నుంచి రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నాయి. దీంతో 2025లో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు మొత్తం ఔట్‌ఫ్లో రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రస్తుతానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావం కారణంగా మాత్రమే భారత్ ఈక్విటీల్లో అమ్మకాలు జరుగుతున్నాయి. కీలక భౌగోళిక రాజకీయాల్లో రిస్క్ ఆధారంగా మార్కెట్లు ప్రతిస్పందిస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం నేపథ్యంలో కొంతకాలానికి ఎఫ్‌పిఐలు తిరిగి భారత్‌ను పెట్టుబడులకు ఎంచుకుంటాయని ఇన్వెస్టర్లు తెలిపారు. భారత్‌కు స్వతహాగా ఉన్న స్థానిక డిమాండ్, వాణిజ్యపరమైన నిర్ణయాలు దీర్ఘకాలంలో ఎఫ్‌పిఐలకు భారత్ సరైన ఎంపికగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.




## బెల్జియంలో చోక్సీ అరెస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా ఛోక్సీని అరెస్టు చేయగా, ప్రస్తుతం అతడు జైల్లోనే కొనసాగుతున్నాడు. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు ఛోక్సీ అప్పగింతకు బెల్జియం ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13,500 కోట్లకు పైగా మోసం చేశారని అభియోగాలున్నాయి. 2018లో ఆరోపణలు వెలువడిన అనంతరం అనంతరం ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోడీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) విదేశాలకు పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం పొందగా, నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. వీరిని ఇండియాకు రప్పించేందుకు భారత ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవల ఇండియా పర్యటన కోసం ఆంటిగ్వాబార్బుడా విదేశాంగ మంత్రి ఈపీ ఛెత్ గ్రీన్ వచ్చారు. మెహుల్ ఛోక్సీ ప్రస్తుతం తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లినట్లు తెలిసిందని చెప్పారు. అయితే ఛోక్సీ తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకు న్నాడని గతనెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశ జాతీయురాలైన తన భార్య ప్రీతి ఛోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందినట్లు సమచారం. అయితే ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల కింద జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా ఉండొచ్చు. దీనికోసం ఛోక్సీ తప్పుడు పత్రాలు ఉపయోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక, ఛోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు. ఇదిలా ఉండగా ఈ కేసులో మరో నిందితుడు నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పై పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ విజిల్ బ్లోవర్ హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశానికే ఛోక్సీ వల్ల మోసపోయిన వారందరికీ ఇది శుభవార్త. వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి తీసుకొచ్చి, దోచుకున్న డబ్బును తిరిగి పొందడం ముఖ్యం. అయితే ఛోక్సీ భారతదేశానికి తిరిగి తీసుకురావడం అంత సులభం కాదు. ఎందుకుంటే దీని నుంచి తప్పించుకునేందుకు విజయ మాల్యా చేసినట్లుగా యూరప్‌లో ఉన్న ఉత్తమ న్యాయవాదులను నియమిస్తారు. గతంలో కూడా ఆంటిగ్వా బార్బుడాలో పట్టుబడినప్పుడు మంచి న్యాయవాదులను నియమించుకోవడం వల్ల తప్పించుకోగలిగాడు. ఈ సారి మాత్రం భారత ప్రభుత్వం విజయం సాధిస్తుందని నేను కోరుకుంటున్నా అని హరిప్రసాద్ అన్నారు.



## పెరగనున్న ఎసి ధరలు


**ముంబై, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏప్రిల్‌లో ఎయిర్ కండీషనర్లకు గిరాకీ పెరుగుతుందని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే దక్షిణాదిన అడపాదడపా వర్షపాతం, ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోకి కొన్ని చోట్ల మోస్తరు వర్షం కారణంగా అమ్మకాలపై ప్రభావం చూపినప్పటికీ, తాజా వాతారణ సూచనల్లో తీవ్రమైన ఎండలు ఉంటాయనే సంకేతాలు రెండంకెల స్థాయిలో డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నాయి. ఈ క్రమంలో అందుకు తగినట్లు విడిభాగాల కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. బ్లూస్టార్, శాంసంగ్, హైయర్ సహా ఎసి తయారీ కంపెనీ ఈ నెలలో 5శాతం మేర ధరలు పెంచనున్నట్లు సంకేతాలిచ్చాయి. ముడిసరుకుల వ్యయానికి తోడు కరెన్సీ మార్పిడిలో హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ రూమ్ ఎసి విభాగం ప్రధానంగా చైనా నుంచి వచ్చే కంప్రెసర్లు, పిసిబిలు, ఫ్యాన్ మోటార్లు వంటి కీలక భాగాల దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ట్రంప్ టారిఫ్ పరిణా మాలపై పరిశ్రమ అప్రమతనతంగా ఉంది. హైయర్ ఇండియా ఏప్రిల్ 15 నుంచి రూమ్ ఎసిల ధరలను 4-5శాతం పెంచుకున్నామని హెయిర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ సతీష్ అన్నారు. ముడిసరుకు ఖర్చు, మారకపు రేటు ఆధారంగా ఇప్పటికే ఎసి ధరలను 5శాతం పెంచామని బ్లూస్టార్ ఎండి బి త్యాగరాజన్ పేర్కొన్నారు. రాగి, ఉక్కు, అల్యూమినియం సహా పలు ముడి పదార్థాల ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో డాలర్ వర్సెస్ రూపాయి మారకం విలువ అస్థిరంగా ఉందని ఆయన అన్నారు. శాంసంగ్ కూడా 3శాతం పెంచాలని నిర్ణయించినట్లు కంపెనీ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ జూప్రాన్ ఆలం వెల్లడించారు.



# వాణిజ్యం

## జుకర్‌బర్గ్ సేల్స్ లిస్ట్‌లో వాట్సప్, ఇన్‌స్టా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాకు చిక్కులు ఎదురయ్యాయి. ఈ కంపెనీ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కోబోతోంది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నుంచి ఈ విచారణ ప్రారంభం కానుంది. 37 రోజుల పాటు కొనసాగే ఈ ప్రక్రియలో.. మెటాపై యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించనుంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణలపై విచారించనుంది. ఈ క్రమంలోనే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాలని కంపెనీపై ఎఫ్‌టీసీ ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పోటీని తొలగించడానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నించిందని దుయ్యబట్టింది. ఈ సందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది. అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఇ-మెయిల్ కూడా ఉంది.'పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమమ్ఞ అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ వ్యాఖ్యానించింది. న్యాయమూర్తి జేమ్స్ బోస్‌బర్గ్ నేతృత్వంలో ఈ విచారణ జరగనుంది. పర్సనల్ సోషల్ నెట్‌వర్కింగ్ సేవల్లో మెటాకు గుత్తాధిపత్యం ఉందా? లేదా? అనే అంశాన్ని మొదట కమిషన్ నిర్ణయించనుంది. మరోవైపు, ఈ విచారణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయాలు కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ పరిణామాలు టెక్ ఇండస్ట్రీని కుదిపేస్తాయని పేర్కొంటున్నారు. ఆర్థికంగానూ మెటాకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. ఈ కంపెనీ ఆదాయంలో 50శాతం ఇన్‌స్టా నుంచి ఆర్జిస్తున్నదేనని తెలుస్తోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.